
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



గుంటూరు జిల్లా వార్తలు

3

గురువారం 29 మే 2025



ఉష్ణోగ్రత (అంచనా)

29-5-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	33	27
తెనాలి	34	27
నరసరావుపేట	33	27
బాపట్ల	33	27
రెంటచింతల	33	26
చీరాల	33	27

మహానాడులో మన నేతలు



మహానాడులో సీఎంతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యేలు శ్రావణ్‌కుమార్, పుల్లారావు, భాష్యం సంస్థల చైర్మన్ రామకృష్ణ



మహానాడులో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



మహానాడులో చంద్రబాబుతో తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్





చంద్రబాబుతో మంత్రి పెమ్మసాని, వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర



మహానాడులో పశ్చిమ నాయకులతో ఎమ్మెల్యే మాధవి

మద్దతు.. మమ

విత్తనాలు, నారు వ్యయం తడిసిమోపెడవుతోంది. ఎరువులు.. పురుగు మందుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కూలి ఖర్చులు గణనీయంగా పెరిగాయి. డీజిల్ ధర తగ్గనంటోంది. ఈ ధరా భారంతో రైతుల సాగు వ్యయం ఏటికేడు పెరిగిపోతోంది. అయితే ధరలు.. వ్యయం పెరిగే స్థాయిలో మద్దతు ధర పెరగక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సారైనా మద్దతు ధర సాగు వ్యయానికి అనుగుణంగా ఉంటుందని ఆశించిన రైతులను నిరాశపరిచింది. కేంద్ర ప్రభుత్వం బుధవారం వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరను ఖరారు చేసింది. అయితే గిట్టుబాటు ధర మాట ఎలా ఉన్నా, మద్దతు ధర సాగు వ్యయం ఆధారంగా పెరుగుతుందని ఆశపడిన రైతులకు నిరాశే మిగిలింది. మొక్కుబడిగా మద్దతు ధర ను పెంచిందని రైతుల్లో ఆగ్రహం వెల్లువెత్తుతోంది. స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయకుండా పాలకులు మోసగిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు.







- ధాన్యం క్వింటాకి రూ.69 పెంపు
- సాగుకు, వ్యయానికి పొంతన లేని ధర
- మొక్కుబడిగా పెంచడంపై రైతుల్లో అసంతృప్తి
- కందులకు రూ.550, పత్తికి రూ.589 పెంపుపై హర్షం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సాగుకు.. వ్యయానికి.. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకు ఏ మాత్రం పొంతన లేదు. ధరలు పెరిగిన స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర పెంచకపోవడంపై రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి (మిగతా 4వ పేజీలో)



పొలపాడు రోడ్డులో నిర్మించిన పొలం చెరువు

నీటి కుంట.. ఉపాధికి తంటా

- మొక్కుబడిగా పొలం చెరువుల నిర్మాణం
- లక్ష్యం 12,000.. నిర్మించింది 1,513
- రైతులను చైతన్య పరచడంలో అధికారుల విఫలం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

భూగర్భ జలాల పరిరక్షణకు ప్రభుత్వం నడుం కట్టింది. విస్తృతంగా పొలం చెరువులు (నీటి కుంటలు) నిర్మించాలని సంకల్పించింది. ఈ మేరకు జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్దేశించింది. ఈ నెలాఖరుకు కుంటల పూర్తి చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రైతులకు అవగాహన కల్పించి పొలం చెరువుల నిర్మాణంలో జిల్లాల యంత్రాంగం చతికిలపడింది. రుతుపవనాల ప్రభావంతో ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో నీటి కుంటల నిర్మాణం ముందుకు సాగే పరిస్థితులు కానరావడంలేదు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నీటి కుంటలను పొల్లాల్లో పెద్ద ఎత్తున చేపట్టారు గత ఐదేళ్లు ఈ పనులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం రాగానే కుంటల నిర్మాణం చేపట్టాలని తిరిగి నిర్ణయించింది. వాటిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడితే, గ్రామాల్లోని (మిగతా 4వ పేజీలో)

కదిలేదే లేదు



17 ఏళ్ల నుంచి 30 మంది అధికారులు ఓడీ

- ఏడీ పోస్టు కోసం 'పూనం' ఉత్తర్వులు రద్దు చేయించిన ఏవో
- గుంటూరు పోస్టు కోసం ఆరోపణలు ఉన్న అధికారి పాట్లు
- వైసీపీ నేపథ్యం ఉన్న వారికి సిఫార్సు లేఖలు
- వ్యవసాయ శాఖ బదిలీల్లో అంతా గందరగోళం

గుంటూరు సిటీ, మే 28 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా ఓ ఉద్యోగి ఒకే చోట ఎక్కువకాలం విధుల్లో ఉండ డానికి నిబంధనలు ఒప్పుకోవు. వ్యవసాయ శాఖలో మాత్రం ఆ సంప్రదాయం ఉన్నట్లు కనిపించడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని ముఖ్య కార్యాలయాల్లో సుమారు 30 మంది అధికారులు పదిహేడేళ్ల నుంచి ఓడీ (ఆన్ డ్యూటీ)లో పని చేస్తూ ఉన్నారు. అది కూడా ఉన్నత అధికారుల ఎరుకలో జరుగుతూ ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వ్యవసాయశాఖలో అన్ని ముఖ్య విషయాలను ఓడీపై ఉన్న అధికా రులే చక్క పెడుతూ ఉండటం వివా దాస్పదమవుతున్నది. బదిలీపై ప్రభుత్వం నిషేధం ఎత్తివేసిన తర్వాత ప్రధాన కార్యాల యాల్లో పాతుకు పోయి అవినీతి, అక్రమా లకు ఊతంగా ఉన్న కొందరు అధికా రుల వ్యవహారం వ్యవసాయ శాఖలో చర్చనీయాంశమైంది. చాలామంది మహిళా అధికారులు సుమారు దశాబ్దం నుంచి వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. వారికి కూడా పోస్టింగ్‌లు దక్కకుండా ఓడీపై కొనసాగుతున్న అధికారుల మాఫియా అడ్డుపడుతున్నారన్న ఆరోపణలు న్నాయి. గత ప్రభుత్వం టీడీపీకి అనుకూలంగా ఉండే అధికారులను జిల్లా కేంద్రం నుంచి సుదూర ప్రాంతాలకు బదిలీ చేసింది. ఇప్పుడు ఆ అధికారులు జిల్లా కేంద్రం దగరకు రావడానికి కూడా ఓడీ అధికారుల బృందం అడ్డుపుల్లలు వేస్తుంది.



సామాన్యులు కాదు..

గత ప్రభుత్వంలో వ్యవసాయశాఖలోని కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఇదే సమయంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఓ ఏవో చేసిన సాహసకార్యంపై చర్చ జరుగుతున్నది. ఆ మండల వ్యవసాయ అధికారి ఏడీగా కొనసాగేందుకు ఏకంగా అప్పటి వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య ఉత్తర్వులను రద్దు చేయించారు. అక్కడికి (మిగతా 4వ పేజీలో)

టిక్కెట్ల బుకింగ్‌లో.. ఇక్కట్లు

- ఐఆర్‌సీటీసీ పోర్టల్, యాప్ తరచూ క్రాష్
- టిక్కెట్ల బుకింగ్‌కు సాంకేతికంగా సమస్యలు
- ప్రయాణికుల దోపిడీకి ఇతర యాప్‌లకు మేలు

గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) వెబ్‌పోర్టల్, మొబైల్ యాప్ ఇటీవల తరచుగా క్రాష్ అవుతున్నది. ఒక పట్టాన యూజర్లను లాగిన్ కానీయడం లేదు. ఒకవేళ లాగిన అయినా టిక్కెట్ల బుకింగ్ చేసేందుకు సాంకేతిక సమస్యలను సృష్టిస్తున్నది. జనరల్ టిక్కెట్ల బుకింగ్‌కే ఇలాంటి పరిస్థితి కొనసాగుతుండగా తత్కాల్ టిక్కెట్ల బుకింగ్ సమయంలో చుక్కలు చూపిస్తున్నది. గతంలో ఎప్పుడూ ఇలాంటి సమస్య లేదని యూజర్లు వాపోతున్నారు. ప్రధానంగా మీ ఇంటర్నెట్ కనెక్టివిటీని చెక్ చేసుకోమంటూ ఎర్రర్ సందేశం వస్తున్నది. మొబైల్ ఇంటర్నెట్, వైఫై, బ్రాడ్ బ్యాండ్ సేవలు బాగానే ఉన్నప్పటికీ ఇదే సమస్య ఉత్పన్నం అవుతున్నది.

గత్యంతరం లేక వేరే యాప్‌ల ద్వారా బుకింగ్‌లు

ఐఆర్‌సీటీసీ యాప్/వెబ్ పోర్టల్ రైల్వే టిక్కెట్ల బుకింగ్‌కు మొరాయిస్తుండటంతో యూజర్లు గత్యంతరం లేక వేరే యాప్‌ల ద్వారా అదనపు సర్వీసు చార్జీలు చెల్లించి టిక్కెట్లు బుకింగ్ చేసుకోవాల్సి వస్తోంది. ఇదే సమయంలో టిక్కెట్ చార్జీపై అదనంగా రూ.50 చెల్లిస్తే ఒకవేళ క్యాన్సిలేషన్ చేసుకున్నా ఫుల్ రీఫండ్ చేస్తామంటూ వల విసురుతున్నాయి. అదే ఏసీ టిక్కెట్లకు త్రీటైర్ అయితే రూ.127, సెకండ్ ఏసీ అయితే సెకండ్ ఏసీకి రూ.177, ఫస్టు ఏసీకి రూ.295 చెల్లిస్తే త్రీటైర్ టిక్కెట్ క్యాన్సిల్ చేసుకున్నా పూర్తి రీఫండ్ చేస్తామంటున్నాయి. ఈ విధంగా ప్రయాణికులను దోపిడీ చేసేందుకు ఐఆర్‌సీటీసీ సంస్థ ఇతర యాప్‌లకు మేలు చేకూరుస్తున్నది అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మహానాడులో నేతల విరాళాలు



గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): కడప లో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ప్రజా ప్రతి నిధులు, నేతలు భూరి విరాళాలు ప్రకటించారు. బుధవా రం రెండో రోజు సభావేదిక వద్దే వారు విరాళాలను అధినేత చంద్రబాబుకు అంద జేశారు. గుంటూరుకు చెందిన భాష్యం రామకృష్ణ రూ.కోటి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లా రావు రూ.25 లక్షలు, టీడీపీ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే రూ.25 లక్షలు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రూ.10 లక్షలు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ రూ.10 లక్షలు, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్ రూ.10 లక్షలు చొప్పున విరాళాలు అందజేశారు.

నేడు స్కూల్ అసిస్టెంట్లకు కౌన్సెలింగ్

గుంటూరు(విద్య), మే 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారికి గురువారం గ్రేడ్ 2 హెచ్ఎంలుగా ఉదోగోన్నతులు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు డీఈవో రేణుక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్లు పరిశీలన పూర్తి చేసుకున్న వారు కలెక్టర్ బంగ్లా రోడ్డులోని భారతీయ విద్యా భవన్‌లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. జిల్లాలోని ఎంఈవోలు డిప్యూటీఈవోలు అర్హులైన స్కూల్ అసిస్టెంట్లను ఉద్యోగోన్నతుల కోసం ప్రోత్సహించాలని డీఈవో సూచించారు.

పాప్‌కార్న్, రెండు కోక్‌లు రూ.330

సినిమా హాళ్లలో అధికారుల తనిఖీల్లో బహిర్గతం



థియేటర్లలో రేట్లు పరిశీలిస్తున్న సీఎస్‌డీటీలు

గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): 50 గ్రాములు పాప్‌కార్న్ రూ.100, సమోస రూ.30, పాప్‌కార్న్, రెండు కోక్‌టిన్లు రూ.330 చొప్పున వసూలు చేస్తూ సినిమా థియేటర్ల నిర్వాహకులు ప్రేక్షకుల జేబులను గుల్ల చేస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో తేలింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా పౌరసరఫరాలు, రెవెన్యూ అధికారులు టీంలుగా ఏర్పడి నిర్వహించిన దాడుల్లో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. థియేటర్ల యాజమాన్యాలు నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నట్లు అధికారుల తనిఖీల్లో తేలింది. పలు థియేటర్లలో చిరుతిండ్లపై అధికమొత్తంలో నగదు వసూలు చేస్తున్నారని, ఆహార పదార్థాలపై ధరలు ముద్రించడం లేదని గుర్తించారు. గుంటూరులోని థియేటర్లను సివిల్ సప్లయిస్ డీటీలు ఖాదర్ భేగ్, భాస్కర్ బుధవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు తనిఖీలు చేశారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, ఫుడ్‌స్టాల్స్, ఫారం-బీ లైసెన్సు, సీటింగ్ సామర్థ్యం, ఫైర్‌సేఫ్టీ మెజర్స్‌ని పరిశీలించారు. అయితే తనిఖీల సమాచారం ముందే తెలిసి కొన్ని థియేటర్ల నిర్వాహకులు సినిమా ప్రదర్శనలను నిలిపేశారు. కాగా కొన్ని థియేటర్లలో ఫైర్‌సేఫ్టీ మెజర్స్ సరిగా లేవని సీఎస్‌డీటీలు గుర్తించారు. గుర్తించిన లోపాలపై జేసీకి నివేదిక అందిస్తామన్నారు. తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు.

కోవర్టులపై కన్నెర్ర

- మహానాడు వేదికగా చంద్రబాబు హెచ్చరిక
- ప్రత్యర్థులతో చేతులు కలిపితే వదిలిపెట్టమని ఆగ్రహం
- 'కూటమిలోకి కోవర్టులు' కథనంతో కలకలం



గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): మాచర్ల నియోజకవర్గంలో జరిగిన జంట హత్యలతో రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వర్గాలు ఉలిక్కిపడ్డాయి. హత్యకు గురైన వారే కాకుండా హత్య చేసిన వారు కూడా టీడీపీ వారేనని తొలుత పల్నాడు పోలీసు అధికారులు ప్రచారం చేయడంతో టీడీపీలో ఇటువంటి పరిణామాలు ఏమిటని పార్టీ అధిష్ఠానం నివ్వెరపోయింది. అయితే ఆ తర్వాత హత్య చేసిన వారు ఇటీవలే టీడీపీలో చేరిన వారని, వారిని ప్రోత్సహించి వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులే హత్యలు చేయించారని వెల్లడైంది. దీంతో ఆ సోదరులిద్దరిపై కూడా కేసు నమోదు చేశారు. దీంతో టీడీపీ ముఖ్య నేతల్లో అంతర్మథనం మొదలైంది. వైసీపీ కోవర్టులు నేరుగా అవకాశం దొరికితే టీడీపీలో చేరుతున్నారు. లేదంటే జనసేన, బీజేపీ ముసుగులో కూటమి గొడుగు కిందకు చొరబడుతున్నారు. దూరంగా ఉండే శత్రువు పట్ల అప్రమత్తతగా ఉండగలం కానీ పక్కనే మిత్రుల రూపంలో ఉండే శత్రువు నుంచి ఎలా కాపాడుకోగలమని అసలు సిసలైన నేతలు, కార్యకర్తలు వాపోతున్నారు. ఏ నిమిషాన ఎటువంటి విపత్తు కోవర్టుల నుంచి పొంచి వస్తుందోనని భయపడుతున్నారు. ఈ పరిస్థితిపై రెండు రోజుల క్రితం టీడీపీలోకి (మిగతా 4వ పేజీలో)

పాలనలో ఎన్టీఆర్ సంస్కరణలు

ఎన్టీఆర్ జయంతిలో ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ



ఎన్‌టీఆర్ జయంతిలో పాల్గొన్న ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ, మహిళ కమిషన్ చైర్‌పర్సన్ శైలజ



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పరిపాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలకు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నాంది పలికారని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్‌లో ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి ఇన్‌చార్జి కలెక్టర్‌తో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ.2కే కిలో బియ్యం పథకం పేదలకు ఆహార భద్రత ఇచ్చిందన్నారు. డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగ ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడటానికి తెలుగు దేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఎన్టీఆర్ చిత్రాలతో కూడిన ఫొటో ప్రదర్శన, చిన్నారులు ఆలపించిన దేశభక్తి, జానపద గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎన్ఎస్‌కే ఖాజావలి, స్టెప్ సీఈవో చంద్రముని, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఆర్డీవో శ్రీనివాసులు, కార్పొరేటర్లు స్మిత పద్మజ, వెంకట రమణ, చిష్టీ, మీరావలి, కలెక్టరేట్ ఏవో పూర్ణ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ : ఎస్పీ సతీష్ కుమార్

గుంటూరు: తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి డాక్టర్ నందమూరి తారక రామారావు అని ఎస్పీ సతీష్‌కుమార్ కొనియాడారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఎస్పీ సహా అధికారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రమణమూర్తి, ఏఆర్ డీఎస్పీ ఏడుకొండలురెడ్డి , ఎస్బీ సీఐ అళహరి శ్రీనివాస్, సీసీ ఆదిశేషు, ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి ఆక్సిజన్ ఇచ్చిన చంద్రబాబు

◆ కడప మహానాడులో కేంద్రమంత్రి పెమ్మసాని



గుంటూరు, మే 28(ఆంధ్రజ్యోతి): స్థిత ప్రజ్ఞతతో సీఎం చంద్రబాబు తీసుకున్న ఒక నిర్ణయం వల్ల, వెంటిలేటర్ మీద ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ఆక్సిజన్ అందించి ప్రాణం పోశారని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం మాట్లాడారు. '40 ఏళ్ల అనుభవాల విశ్వవిద్యాలయం, నిత్య నూతన ఆలోచనల విజ్ఞాన క్షేత్రం చంద్రబాబని, ఓటమికి దడవని గుండె, ఒక చేత్తో పసుపు జెండా, మరో చేత్తో అభివృద్ధి అజెండా పట్టుకొని భవిష్యత్తుకు భరోసా ఇస్తున్నారని కొనియాడారు. పోయిన ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పూర్తి అధికారం ఉంది. కావాల్సినంత మంది ఎంపీలు ఉన్నారు. కావాల్సిన అవినీతి సొమ్ము ఉంది. అయినాగానీ ఏమి చేయలేక పోయారు. ఈరోజు చూస్తే తెలుగువాడు తలఎత్తుకునేలా, తెలుగు జాతి గర్వపడేలా, ప్రపంచమంతా మన వైపు చూసేలా అమరావతి నగరం అద్భుతంగా రూపుదిద్దుకోబోతుంది. అమెరికాలో కూడా లేనటువంటి స్థాయిలో 2014-19 మధ్య అమరావతికి రెండు యూనివర్సిటీలు వచ్చాయన్నారు. రాబోయే అమరావతి మహానగరం చరిత్రలో ఒక మైలురా యిగా మిగిలిపోబోతుంది. ఆగిపోయిన పోలవరాన్ని కదిలించడానికి చంద్రబాబు ఎన్ని సార్లు ఢిల్లీకి వెళ్లారో, కేంద్ర మంత్రులతో ఎలా కలిసేవారో కళ్లారా చూశాన న్నారు. ప్రతి ఇంటికి నీరు అందించాల్సిన జల జీవన్ మిషన్ స్కీమ్‌కు రూ.20 వేల కోట్ల బడ్జెట్ వచ్చిందన్నారు. జగన్ కేవలం రూ.2000 కోట్లు ఖర్చు పెట్టి 12 వేల కోట్లు నష్టం చేశారన్నారు. చంద్రబాబు దృష్టి, దార్శనికత వల్లే ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తు ఉంది' అంటూ పెమ్మసాని కొనియాడారు.

మార్కెటింగ్‌లో భారీగా బదిలీలు

- విజిలెన్స్ కేసులో ఉన్న వారందరినీ సాగనంపిన కమిషనర్
- గతంలో ఎన్నడూ లేని విధంగా జోన్ దాటి సూపర్‌వైజర్లకు స్థానచలనం
- ఈ విషయంలో జాయింట్ డైరెక్టర్లకు అధికారాల కోత
- బదిలీల వెనక అధికార పార్టీ నేతల సిఫార్సులున్నాయని ఆరోపణలు



గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): మార్కెటింగ్ జిల్లా శాఖలో భారీగా అధికారుల బదిలీలు జరిగాయి. చుట్టు గుంటలోని ఆ శాఖ కమిషనరేట్‌కు అధికారులను పిలిపించి కమిషనర్ విజయ సునీత బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ విషయంలో జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారులను కూడా పక్కన పెట్టేశారు. గతంలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన సూపర్‌వైజర్ స్థాయి అధికారుల బదిలీలు జరిగేవి. ఒకవేళ వేరే జిల్లాలకు బదిలీ చేసినా పరస్పర ట్రాన్స్‌ఫర్లు జరిగేవి. అలాంటిది ఈ దఫా జోన్ దాటించి బదిలీలు చేశారు. దీనిపై కొంత మంది అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మార్కెటింగ్ ఉద్యోగుల సంఘం దృష్టికి తీసుకెళ్లి ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేయాలని, అవసరమైతే న్యాయపోరాటానికి దిగాలని కోరుతున్నారు.

గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీపై ఇటీవల విజిలెన్స్ నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. మొత్తం 18 మంది అధికారులపై ఆ శాఖ నివేదిక సమర్పించింది. దీనిపై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. వాళ్లతో పాటు మరికొందరిని కూడా సాగనంపింది. గ్రేడ్-2 సెక్రెటరీ ఆంజనేయసింగ్, గ్రేడ్-3 కార్యదర్శి శ్రీకాంత్, అసిస్టెంట్ సెక్రెటరీలు ఆనందభాస్కర్, జయరామిరెడ్డి, యూడీసీ నరేంద్ర, సూపర్‌వైజర్లు జీ మురళీకృష్ణ, షేక్ కరీం, జీ యల్లమంద, జీ శివకుమారి, షేక్ ఫాతిమూన్, కే అంబిక, కే సాంబిరెడ్డి, కేవీడీఎస్ నాగరాజు, ఎం శ్రీనివాసరావు, ఏ రమేష్‌బాబు, దిల్ బహదూర్, వీ సుధాకర్‌రావు, సీహెచ్ శివారెడ్డి, షేక్ ముస్తఫా, సీహెచ్ పెద్దారావు, ఎం వీ రాఘవరావు, జేఎంఎస్ ఖాజా, డ్రైవర్ కే శ్రీనివాసరావులను వేరే జిల్లాలకు బదిలీ చేశారు. అలానే తాడికొండ ఏఎంసీలో పోస్టింగ్ కలిగి గుంటూరు ఏఎంసీలో డిప్యూటేషన్‌పై ఉన్న రమాదేవిని వెనక్కు పంపించారు.

డీడీగా దివాకర్

మార్కెటింగ్ శాఖ గుంటూరు డిప్యూటీ డైరెక్టర్‌గా కృష్ణా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న దివాకర్‌ని పోస్టింగ్ చేశారు. ఆయన గతంలో గుంటూరు ఏఎంసీకి సెక్రెటరీగా విధులు నిర్వహించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఝాన్సీరాణిని బదిలీ చేసి పోస్టింగ్ ఇవ్వలేదు.

ఏడీ రాజబాబు బదిలీ

మార్కెటింగ్ ఏడీ బీ రాజబాబుని ఎన్‌టీఆర్ జిల్లాకు కమిషనర్ బదిలీ చేశారు. ఆయన్ని తిరువూరు ఏఎంసీకి సెక్రెటరీగా నియమిస్తూ ఎన్‌టీఆర్ జిల్లా మార్కెటింగ్ ఏడీగా కూడా అదనపుబాధ్యతలు కేటాయించారు. బదిలీ అయిన రాజబాబు స్థానంలో ఇక్కడికి ఎవరిని పోస్టింగ్ చేశారనే దానిపై స్పష్టత రాలేదు.

నామ్‌కే వాస్తేగా జేడీలు

మార్కెటింగ్ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా నలుగురు జాయింట్ డైరెక్టర్లు ఉన్నారు. వీరి పరిధిలోనే ఆరు నుంచి ఏడు జిల్లాలు ఉంటాయి. గతంలో సూపర్‌వైజర్ స్థాయి ఉద్యోగుల బదిలీలు జేడీల వద్దనే జరిగేవి. అలాం టిది ఈ దఫా నలుగురు జేడీలను కమిషనర్ పక్కన పెట్టేశారు. దీనిపై ఒక జేడీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

టీడీపీకి భాష్యం ప్రవీణ్ రూ.43 లక్షల విరాళం

మహానాడులో సీఎం చంద్రబాబుకి చెక్కు అందజేత

పెదకూరపాడు,మే 28 (ఆంధ్రజ్యోతి) తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ నిధికి టీడీపీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు నాయుడుకు రూ.43 లక్షల చెక్కును పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ విరాళంగా అందించారు. కడపలో మహానాడు రెండో రోజు బుధవారం సభా వేదికపై చంద్రబాబుకి చెక్కును ప్రవీణ్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనన్నారు. తన రాజకీయ జీవితానికి తెలుగు దేశం పార్టీనే మూలాధారమని.. కార్యకర్త నుంచి నేడు శాసనసభ సభ్యునిగా తనను టీడీపీ ప్రజల ముందు నిలబెట్టిందన్నారు. తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా విరాజిల్లుతుందన్నారు. మంత్రి లోకేశ్ సహకారంతో ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా మహానాడులో ఎన్టీఆర్ విగ్రహానికి భాష్యం ప్రవీణ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

నర్సింగ్ కళాశాలలో ప్రవేశాలకు ఏపీ ఎన్ సెట్-2025

ఎంఏఎం గ్రూప్ కళాశాలల అధినేత మేదరమెట్ల రామ శేషగిరిరావు

నరసరావుపేట టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి) : బీఎస్సీ నర్సింగ్ నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సులో జాయిన్ అయ్యే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలిసారిగా ఏపీ ఎన్ సెట్-2025 నిర్వహిస్తుందని ఎంఏఎం గ్రూప్ కళాశాలల అధినేత మేదరమెట్ల రామశేషగిరిరావు బుధవారం తెలిపారు. కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ మే 28న జారీ చేశారన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మే 28 ఉదయం 11 గంటల నుంచి జూన్ 20 సాయంత్రం 6 గంటల వరకు డీఆర్ఎన్‌టీఆర్‌డాట్‌యుహెచ్‌ఎస్‌ఏపీడాట్ ఇన్ ద్వారా అందుబాటులో ఉంటాయన్నారు. హాల్ టిక్కెట్లు జూన్ 25న ఉదయం 10 గంటల నుంచి డీఆర్ఎన్‌టీఆర్‌డాట్ యుహెచ్‌ఎస్‌ఏపీ డాట్ ఇన్‌లో కూడా డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంటాయన్నారు. ప్రవేశ పరీక్ష జూలై 6 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు జరుగుతుందన్నారు. తాత్కాలిక సమాధానాల కీ జూలై 7న విడుదల చేస్తారని, అభ్యంతరాలను జూలై 7 నుంచి 9 వరకు సమర్పించవచ్చునని చెప్పారు. తుది కీ, ఫలితాలు డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్‌సైన్సెస్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడతాయన్నారు.

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : అనగాని

రేపల్లె, మే 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపా రు. కడపలో జరుగుతున్న మహానాడులో బుధవారం రెండో రోజున రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కొన్ని అంశాలు ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. రానున్న విద్యాసంవత్సరానికి విద్యార్థులు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద నగదు జమచేస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్ర యాణంను కల్పించనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలుగువాడి కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా చాటిచెప్పింది ఎన్టీఆర్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో చంద్రబాబునాయుడు పయనిస్తూ రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చి విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి లోకేశ్ ముందుకు వెళుతున్నారన్నారు. రాష్ట్రాన్ని నాలుగేళ్ళలో ఇచ్చి న హామీలే కాకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

నూతన భవన సముదాయానికి రూ. 6 లక్షల విరాళం



సామినేని కోటేశ్వరావుకు చెక్కును అందజేస్తున్న గద్దె రమేష్

గుంటూరు(తూర్పు), మే 28(ఆంధ్రజ్యోతి): స్థానిక జేకేసీ రోడ్డులో కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న భవన సముదాయంలో ఒక గదికి అయ్యే ఖర్చు రూ. 6 లక్షల విరాళాన్ని గుంటూరు నగరానికి చెందిన పారిశ్రామిక వేత్త గద్దె రమేష్ ప్రకటించారు. స్థానిక కుందుల రోడ్డులోని కమ్మ బాలికల వసతి గృహంలో సమితి అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావుకు ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆడపిల్లల భవిత కోసం దాతలు అందజేస్తున్న విరాళాన్ని పారదర్శకంగా ఖర్చు పెడుతున్నామని తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది ఫీజులో వెయ్యి రూపాయిలను తగ్గించేలా నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. గద్దె రమేష్ మాట్లాడుతూ నూతన భవనంలో భాగస్వామి అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గోరంట్ల పున్నయ్య చౌదరి, మర్రిపూడి సీతారామయ్య, వడ్లమూడి శివరామకృష్ణయ్య పాల్గొన్నారు.

కదిలేదే లేదు

(3వ పేజీ తరువాయి)

ఒక ఏడీఏను నియమించినా జాయిన్ కాకుండా అడ్డుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే మండల వ్యవసాయ అధికారి ఏడీఏగా కొనసాగుతూ ఉన్నారు. 17 ఏళ్ల నుంచి ఓడీపై కొనసాగుతున్న నిర్వాహకం తేటతెల్లమవుతోంది.

వైసీపీ నేపథ్యం ఉన్నా లేఖలు..

గుంటూరు ఏడీఏ పోస్టు వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఓ అధికారికి గుంటూరు రూరల్ మండలంలోని వైసీపీ ముఖ్య నేతలతో బంధుత్వం కూడా ఉంది. అదే అధికారి గతంలో ఈ ప్రాంతంలో పనిచేసి నప్పుడు అనేక ఆరోపణలు కూడా వచ్చాయి. ఇప్పుడు అదే అధికారిని గుంటూరు ఏడీఏ నియమించాలని సిఫార్సు లేఖలు ఇవ్వడం వివాదాస్పద మైంది. పూర్తిగా వైసీపీ నేపథ్యం ఉన్న వారికి సిఫార్సు లేఖలు ఇవ్వడంపై వ్యవసాయ శాఖలోని పలువురు అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో గుంటూరు జిల్లాకు చెందిన ఓ అధికారి టీడీపీకి అనుకూలమని ఆయన్ను బలవంతంగా తొలగించారు. ఆయన్ను అదే పోస్టులో కొనసాగించాలని ఓ సీనియర్ ఎమ్మెల్యే లేఖ ఇచ్చిన తర్వాత కూడా సుదూర ప్రాంతా నికి పంపారు. కొందరు వ్యక్తులు అధికారుల విషయంలో ప్రజాప్రతి నిధుల కార్యాలయాల్లోని సిబ్బందిని పక్కదారి పట్టించి ఇటువంటి బదిలీలకు శ్రీకారం చూడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

టోటల్‌గా కలెక్షన్...

అయితే ప్రస్తుతం వ్యవసాయ శాఖలో జరుతున్న బదిలీల ప్రక్రియపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఎన్ని సిఫార్సు లేఖలు ఉన్నా కొందరు అధికారులు కప్పం చెల్లించాల్సిందే అని ము ఖం మీదే చెబుతున్నట్లు తెలుస్తుంది. అదేమంటే ఓ ముఖ్యమైన వ్యక్తి ని లైన్‌లో పెట్టి మాట్లాడిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మద్దతు.. మమ

(3వ పేజీ తరువాయి)

వ్యక్తమవుతున్నది. ధాన్యం క్వింటాకు మద్దతు ధర రూ.69 విదిల్చిందని రైతులు వాపోతున్నారు. ఎంతో కాలంగా ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు. క్వింటా ధాన్యం మద్దతు ధర రూ.2300 నుంచి రూ.2369కి పెంచింది. కింటా ధాన్యం మద్దతు ధర రూ.500 నుంచి 600 వరకు పెంచి ఉంటే మేలు జరిగి ఉండేదని రైతులు అభిప్రాయ పడుతున్నారు. కందులకు క్వింటాకు రూ.7550 నుంచి రూ.8000కు, పత్తి మద్దతు ధర క్వింటాకు రూ.7121 నుంచి రూ.7710కి పెరిగింది. మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాకు రూ.2225 నుంచి 2400కి పెంచించారు. మొక్కజొన్న, పత్తి, కందికి కూడా ఇంకా మద్దతు ధర పెంచాలని రైతులు కోరుతున్నారు. మినుములు క్వింటాకు రూ.400, జొన్నలు క్వింటాకు రూ.328 మద్దతు ధర పెరిగింది.

కోవర్టులపై కన్నెర్ర

(3వ పేజీ తరువాయి)

కోవర్టులు అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనం రాజకీయవర్గాల్లో కలకలం సృష్టించింది. మాచర్ల జంట హత్యల ఉదంతంతో కోవర్టుల తీరును గమనించిన టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు కడపలో మహానాడు వేదికగా తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పార్టీలో కొంతమంది ప్రత్యర్థులతో చేతులు కలిపి మనమధ్య కోవర్టులుగా ఉంటున్నారు.. వైసీపీ నేతల ప్రోత్సాహంతో హత్యా రాజకీయాలు చేస్తున్నారు.. ఇలాంటి తప్పుడు పనులు చేసే ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టను.. గుడ్డిగా ఇక ఎవరినీ నమ్మం.. అంటూ తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. దీంతో వైసీపీకి కోవర్టులుగా వ్యవహరిస్తున్న చిన్నస్థాయి నుంచి పెద్ద స్థాయి నేతల వరకు వణికిపోతున్నారు.

నామినేటెడ్ పదవుల వైపు చూపు..

అధికారం వచ్చాక కొందరు.. అధికారం వస్తుందని ముందే గ్రహించి ఎన్నికలకు కొద్ది రోజుల ముందే కూటమి నీడకు వచ్చిన నేతల్లో కొందరు ఇప్పటికీ మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు, ఆయన అరాచక బ్యాచ్‌కు కోవర్టులుగా వ్యవహరిస్తున్నారు. వీలైతే హత్యలు, లేకుంటే దాడులు చేస్తూ దానికి ఆధిపత్య పోరుగా రంగు పులుముతూ కోవర్టులమనే విషయం బహిర్గతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీరిలో కొందరైతే నామినేటెడ్ పదవులపై కూడా కన్నేశారు. దీంతో పార్టీ కష్టకాలంలో వెన్నంటి ఉంటూ ఆర్థికంగా తోడ్పాటు అందించిన వారిని పక్కకునెట్టి పదవులు చేజిక్కించుకునే ప్రయత్నంలో ఉన్నారు. తమలాగా పార్టీ కోసం పాటు పడిన వారిలో ఎవరికి పదవి దక్కినా సంతోషిస్తాం కానీ కోవర్టులకు పదవులు దక్కితే తాము తలెత్తుకొని ఎలా తిరగ్గలమని పార్టీ వీరాభిమానులు ఆవేదన చెందుతున్నారు. చంద్రబాబు హెచ్చరికతో ఈ కోవర్టుల బెదత వీడుతుందేమో చూడాలి.

నీటి కుంట.. ఉపాధికి తంటా

(3వ పేజీ తరువాయి)

కూలీలకు ఉపాధి దొరకడంతో పాటు, రైతులకు నీటి వసతి ఉంటుందని భావించింది. అయితే పొలంలో చెరువు వల్ల పంటలకు కలిగే ప్రయోజనాలను వారికి వివరించి నిర్మాణానికి అంగీకరించేలా రైతులను చైతన్య పరచడంలో యంత్రాంగం విఫలమైంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో 12,000 పొలం చెరువులు నిర్మించాలని లక్ష్యం కాగా ఇప్పటికి 1,513 చెరువులను మాత్రమే నిర్మించారు. పనులు చేపట్టడంలో నెలకొన్న నిర్లక్ష్యం ఉపాధి కార్మికులకు శాపంగా మారింది. గ్రామంలోనే పనులు లభించే పరిస్థితికి వారు దూరమయ్యారు. చెరువుల నిర్మాణం అంతంతమాత్రంగా ఉండ టంతో కార్మికుల ఉపాధికి గండిపడింది.పల్నాడు జిల్లాలో 6,500 నీటి కుంటలకు 4,528 నీటి కుంటలను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే వీటిలో 1,663 కుంటలకు 777 మాత్రమే అంటే 17.16 శాతం పూర్తి చేసినట్లు డ్వామా అధికారులు తెలిపారు. గుంటూరు జిల్లాలో 1,500 నీటి కుంటలు లక్ష్యం కాగా 776 మంజూరయ్యాయి. వీటిలో 100 అంటే 12.89 శాతం పనులు పూర్తయ్యాయి. బాపట్ల జిల్లాలో 4,000 సేద్యపు నీటి కుంటలకు 2,298 మంజూరు చేశారు. వీటిలో 636 అంటే 26.60 శాతం నిర్మించారు.

నేడు ఆచార్య నాగార్జునుడి విగ్రహావిష్కరణ

● డాక్టర్ పీసీ సాయిబాబు

బాపట్ల, మే 28(ఆంధ్రజ్యోతి) : ఆచార్య నాగార్జునుడి జన్మస్థలమైన యాజలి గ్రామంలో ఆయన విగ్రహాన్ని గురువారం ఉదయం ఆవిష్కరించనున్నారు. పోరంపర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి ఆవిష్కస్తారని పోరంపర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పీసీ సాయిబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. యాజలి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

ఆ ప్రాంతం.. యమ డేంజర్

❑ నిత్యం అక్కడ రోడ్డు ప్రమాదాలు ❑ హైవే విస్తరణలో భాగంగా అక్కడ నిలిచిన పనులు



ప్రమాద భరితంగా ఉన్న ప్రాంతం

పెదకాకాని, మే 28(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిని పెదకా కానిలో విస్తరించారు..... కానీ ఒకచోట రోడ్డు విస్తరణ మరిచారు..... ఆ ప్రాంతమే యమ డేంజర్‌గా మారింది..... నిత్యం రోడ్డు ప్రమాదాలు జరగటం.... ఎందరినో ఆ ప్రాంతం కబలిస్తుంది.... మరికొందరిని క్షతగాత్రులుగా మారుస్తుంది.... దీంతో పెదకాకానిలో ఆ కొద్ది ప్రాంతం దాటితే అమ్మయ్య.... ఈరోజుకు ప్రాణాలు దక్కినట్టే అన్నట్లుంది అక్కడ ప్రజల పరిస్థితి... సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి..... పెదకాకానిలో గత కొన్నేళ్ల క్రితం జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించారు. సైడ్ అప్రోచ్ రోడ్లను కూడా విస్తరించారు. అయితే పెదకాకాని సెంటర్‌కు సమీపంలోని గౌడపాలెం వెళ్లే మూల టర్నింగ్ వద్ద ఒక భవనాన్ని హైవే అధికారులు వదిలేశారు. ఆ భవనానికి సంబంధించి నష్టపరిహారం కూడా చెల్లించారు. కానీ ఆ భవనాన్ని కూల్చకుండా వదిలేశారు. దీంతో గౌడపాలెం గుండా వచ్చే వాహనాలు..... హైవే నుంచి వచ్చే వాహనాలు అక్కడ కలుస్తుంటాయి. ఇటువంటి కీలక ప్రాంతంలో రోడ్డు పూర్తిగా కుచించుకు పోయింది. రెండు పక్కల నుంచి వచ్చే వాహనదారులు కనపడరు. దీంతో అనేకమంది ప్రతిరోజు ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. ఇటీవల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయి.. ఇక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక ప్రముఖ సింగర్ మృతి చెందాడు. అదేవిధంగా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఓ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటంలో మరో వ్యక్తి దుర్మరణం చెందారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమంది మృత్యువాత పడగా..... మరికొందరు గాయాలతో క్షతగాత్రులుగా మిగిలారు. ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించాల్సి ఉంది. రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆ భవనాన్ని తక్షణమే కూల్చివేయాలని పెదకాకాని ప్రజలు కోరుకుంటున్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, కార్పొరేటర్లు



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎక్సైజ్ డీసీ డాక్టర్ కే శ్రీనివాసులు, ఇతర అధికారులు



మహానాడు వేదిక వద్ద ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డొక్కా మాణిక్యవరప్రసాదు

ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

గుంటూరు కార్పొరేషన్, మే 28(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమానికి అవిరళ కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు చిర స్మరణీయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ పాలనా కాలంలో రాష్ట్ర సచివాలయంలో విధులు నిర్వహిస్తూ ఆయన పాలనతీరుని గమనించినట్లు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డీసీలు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకటకృష్ణయ్య, సీఎంవోహెచ్ డాక్టర్ అమృతం, సీపీ రాంబాబు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కార్యాలయంలో..

ఎక్సైజ్ కార్యాలయంలో ఎన్టీఆర్‌కు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే శ్రీనివాసులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏసీ రవికుమార్ రెడ్డి, ఈఎస్ అరుణకుమారి, ఏఈఎస్ మారయ్య బాబు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో కార్యాలయంలో

గుంటూరు మెడికల్: రూ.2కే కిలో బియ్యం పథకం, ఆస్తిలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం, మండల వ్యవస్థ వంటి చారిత్రక నిర్ణయాలతో దివంగత మాజీ సీఎం ఎన్టీ రామారావు తెలుగువారిలో గుండెల్లో శాశ్వతస్థానం పొందారని డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో జరిగిన ఎన్టీఆర్ జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి లక్ష్మీకుమారి, డాక్టర్ ప్రియాంక, డెమో ఏ జయప్రసాద్, ఆఫీస్ సూపరింటెండెంట్ భక్తవత్సలం, ఆనందరావు, ఎస్ వెంకటేశ్వర్లు, శేషగిరిరాజు, సైమన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ కార్యాలయంలో..

గుంటూరు సిటీ: తెలుగువారి గుండె చప్పుడు ఎన్టీఆర్ అని, అణగారిన వర్గాలకు ఆయన చేసిన కృషి చరిత్ర మరువదని గుంటూరు జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్‌పాల్ తెలిపారు. జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఓఎస్డీ శివన్నారాయణ, ఏవో రాజారత్న బాబు, పంచాయతీరాజ్ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు డాక్టర్ కూచిపూడి మోహన్‌రావు, టి.శ్రీనివాసరావు, తోట ఉషాదేవి తదితరులు పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు.

ఎంపీడీవో కార్యాలయంలో..

గుంటూరు రూరల్ మండల కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి చిత్రపటానికి ఎంపీడీవో బండి శ్రీనివాసరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏవో విద్యాసాగర్, ఈవోఆర్డీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో కార్యాలయంలో..

గుంటూరు: తెలుగువారి ఔన్నత్యాన్ని దశ, దిశలా వ్యాపింప చేసిన ఘనత మాజీ సీఎం, దివంగత నందమూరి తారక రామారావుదేనని గుంటూరు టౌన్-1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుమలశెట్టి శ్రీనివాసబాబు తెలిపారు. నల్లచెరువులోని డివిజనల్ కార్యాలయంలో ఎన్‌టీఆర్ జయంతి నిర్వహించారు.

డొక్కా నివాసంలో

గుంటూరు(తూర్పు): తెలుగువాడి గుండె చప్పుడు ఎన్టీఆర్ అని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ కొనియాడారు. రాజేంద్రనగర్‌లోని ఆయన నివాసంలో ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మెరిగల మణికుమార్, కాకుమను పున్నారావు, అత్తోట జోసఫ్ కుమార్, దాసరి జాన్ బాబు, పరంగి సత్యరాజు, వినుకొండ నవీన్, చిలువూరు విజయ్, డొక్కా సురేష్, జేమ్స్ పాల్గొన్నారు.

మరణం లేని నాయకుడు ఎన్టీఆర్

● పలు డివిజన్లలో తమ్ముళ్ల నివాళులు

గుంటూరు, మే 28(ఆంధ్రజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ ఛైర్మన్ దాసరి రాజామాష్టారు తెలిపారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలోనే ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో పానకాల వెంకట మహాలక్ష్మి, మేళం సైదయ్య, కార్పొరేటర్ పోతురాజు సమత, చుక్కపల్లి రమేష్, మల్లెంపూడి శ్రీనివాసరావు, గట్టి శ్రీనివాస్, పోతురాజు చంద్రశేఖర్, పుల్లా సుందరం బాబు, హుస్సేన్, బత్తిన శంకర్, మన్నవ కోటేశ్వరరావు, ఏ నాగేశ్వరరావు, ఏ బాబు పాల్గొన్నారు.

● తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం, బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహాల వద్ద టీడీపీ నాయకులు జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజా మాస్టర్, శనక్కాయల ఉమాశంకర్, కార్పొరేటర్ పోతురాజు సమత, ఆయేశెట్టి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, వేల్పూరి కిరణ్, రబ్బాని మల్లంపూడి శ్రీనివాస్, ఎర్రగోపు నాగేశ్వరావు, జానీ, హుస్సేన్, బత్తిన శంకర్, వీరారెడ్డి, అరవపల్లి శ్రీను, మొవ్వ శైలజ, విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు రాజా మాస్టారు తదితరులు



ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న నిమ్మల శేషయ్య

● చిల్లీస్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు జయంతి నిర్వహించారు. ఆయనకు నివాళులు అర్పించారు. టీడీపీ నాయకుడు నిమ్మల శేషయ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

● గుంటూరు(తూర్పు): నవభారత్ నగర్‌లోని పెదకూరపాడు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు భాష్యం నరసయ్య పూలమాలలువేసి నివాళులర్పించారు.

● ఎన్టీఆర్ స్టేడియంలో లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకులు షేక్ లాల్‌వజీర్ నివాళులర్పించారు. అనంతరం పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఖాదర్, శ్రీను, పాపారావు, సంధ్య, కమల, ప్రసన్న, నవీన్, పెద్ది, తదితరులు పాల్గొన్నారు.

● టీడీపీ నాయకుడు సయ్యద్ చాంద్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావుపేటలో ఎన్‌టీఆర్ జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు నైజాం బాబు, బత్తిని శ్రీనివాసరావు, పిశ్రీను, శ్రీధర్, మస్తాన్‌వలి, పోతురాజు, ప్రసాద్, ఆదం ఉన్నారు.

● 45వ డివిజన్‌లో సీనియర్ టీడీపీ నాయకుడు పంచుమర్తి భూపతిరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. ముత్యాల రెడ్డినగర్ లోని ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.





● కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండోరోజు కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నేతలు సందడి చేశారు. ఎమ్మెల్యే గళ్లా మాధవితో కలసి నేతలు సందడి చేశారు. నేతలు సుఖవాసి శ్రీనివాసరావు, దామచర్ల శ్రీనివాసరావు తదితరులు ఎమ్మెల్యేతో కలిసి ఫొటోలు దిగారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ స్థానిక నేతలతో కలిసి మహానాడు వేదిక వద్ద ఫొటోలు దిగారు.



సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన సమీక్షలో పాల్గొన్న ఇన్‌ఛార్జ్ కలెక్టర్

యోగా దినోత్సవానికి రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి

● ఇన్‌ఛార్జ్ కలెక్టర్ భార్గవ తేజ

గుంటూరు, మే 28(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఏ భార్గవ తేజ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి ఆయన యోగాంధ్ర-2025, హౌసింగ్, రైస్ కార్డులు, ఎన్ఆర్ఈజీఎస్, సీసీఆర్‌సీ కార్డులు, అన్నదాత సుఖీభవ, రీసర్వేపై డివిజన్, మునిసిపల్, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నుంచి సచివాలయాల పరిధిలో యోగాంధ్ర-2025 కార్యక్రమంపై పోటీలు నిర్వహించాలన్నారు. ఎక్కువ మందిని యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ లే అవుట్లలో ఆశించిన స్థాయిలో ఇళ్ల నిర్మాణాల పురోగతి లేదని, 3300 ఇళ్ల లక్ష్యానికి గాను 175 ఇళ్లు మాత్రమే నిర్మాణం పూర్తయ్యాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. తెనాలి, పొన్నూరు మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల నిర్మాణాలు తక్కువగా వున్నాయని, కమిషనర్లు, హౌసింగ్ శాఖ అధికారులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద లేబర్ సమీకరణ లక్ష్యాలను సక్రమంగా పూర్తి చేయాలన్నారు. వ్యక్తిగత నీటి గుంతలు, ఇంకుడు గుంతల లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు. ఎంపీడీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పనుల నిర్వహణకు ఏ రోజుకారోజు అనుమతులు తీసుకోవాలన్నారు. జిల్లాలో సీసీఆర్సీ కార్డులు 46,400 లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. మండల స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేలా ఎంపీడీఓలు, తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి వెబ్ ల్యాండ్‌లో చనిపోయిన వారి పేర్లు, భూమి లేని వారిని, ప్రభుత్వంలో పని చేస్తూ రూ.10వేలు ఆర్జిస్తున్న వారిని తొలగించాలన్నారు. రైస్ కార్డులకు సంబంధించి అందుబాటులోకి వచ్చిన నూతన కార్డుల మంజూరు, చిరునామాల మార్పు, కుటుంబ సభ్యుల చేర్పులు, విభజన, తొలగింపు, సరెండర్, అప్డేషన్ వంటి ఏడు సర్వీసుల దరఖాస్తులను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా పరిష్కరించాలన్నారు. రైస్ కార్డుల సర్వీసులకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వెంటనే సంబంధిత కుటుంబసభ్యుల ఈకేవైసీ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వేపై తహసీల్దార్లు, సర్వేయర్లకు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ ఖాజావలి, పీడీ హౌసింగ్ ప్రసాద్, డ్వామా పీడీ శంకర్, ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏడీ పవన్ కుమార్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, డీఎస్‌డబ్ల్యూడీఎల్ డీఓ పిచ్చిరెడ్డి, బీసీ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పనులపై ప్రతిపాదనలు రూపొందించాలి

● అధికారులకు కమిషనర్ పులి శ్రీనివాసులు సూచన

గుంటూరు కార్పొరేషన్, మే 28 (ఆంధ్రజ్యోతి): పార్కుల్లో వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌ల నిర్వహణ, ఇతర అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు రూపొందించాలనినగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం ఆయన ఆర్టీసీ కాలనీ, కాకానిరోడ్డు, సీతానగర్ ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆర్టీసీ కాలనీ పార్కులో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌ల మరమ్మతు పనులు చేపట్టాలని ఏఈని ఆదేశించారు. పచ్చదనం పెంపునకు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్ కె.రంగారెడ్డి, ఎస్ఎస్ అయుబ్ ఖాన్, ఆర్వో సాదిక్‌బాష తదితరులు పాల్గొన్నారు.



పార్కును పరిశీలిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

బీఆర్ స్టేడియం సిబ్బందికి వేతనాలు విడుదల చేయండి



ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ భార్గవతేజకు వినతిపత్రం అందజేస్తున్న ప్రభుత్వ ఉద్యోగ సంఘ నాయకులు

గుంటూరు(తూర్పు), మే 28(ఆంధ్రజ్యోతి): స్థానిక బీఆర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను విడుదల చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్ బాష కోరారు. ఈ మేరకు ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ భార్గవతేజకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులకు గత 11 నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారిస్తానని భార్గవతేజ హామీ ఇచ్చారని చాంద్‌బాషా తెలిపారు. వినతిపత్రం అందజేసినవారిలో లక్ష్మీనారాయణ, వై నాగేశ్వరరావు, పెదరత్తయ్య, కోటాసోహెబ్, జాన్ తదితరులు ఉన్నారు.

మలబార్ దాతృత్వం అభినందనీయం

● అరండల్‌పేట సీఐ ఆరోగ్యరాజు



హంగర్ ఫ్రీ వరల్డ్ అనౌన్స్ ఈవెంట్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఆరోగ్యరాజు

గుంటూరు(తూర్పు), మే 28(ఆంధ్రజ్యోతి): సామాజికరంగంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ సేవలు అభినందనీయమని అరండల్‌పేట సీఐ ఆరోగ్యరాజు అన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హంగర్ ఫ్రీ వరల్డ్ అనౌన్స్ ఈవెంట్‌ను స్థానిక లక్ష్మీపురం షోరూం వద్ద ఆయన ప్రారంభించారు. ఆరోగ్యరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆకలి తీర్చడంతో పాటు విద్యార్థులకు విద్యను అందిస్తున్న మలబార్ సేవలు ఆదర్శనీయమన్నారు. స్టోర్ మార్కెటింగ్ మేనేజర్ గోపీ కిరణ్ మాట్లాడుతూ సంస్థ ఈ ఏడాది సేవా కార్యాక్రమాలకు రూ.150 కోట్లును కేటాయించడం జరిగిందని చెప్పారు. పేదలకు అందించే భోజనం ప్యాకెట్లను 60వేల నుంచి 70వేలకు పెంచామన్నారు. కార్యక్రమంలో స్టోర్ హెడ్ నదీర్, పెద్ది రమణారావు తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాల నిరోధానికి చర్యలు చేపట్టాలి

గుంటూరు(తూర్పు), మే 28(ఆంధ్రజ్యోతి): మాతృ మరణాల నిరోధానికి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని రజక వృత్తి, దోబీఘాట్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చెన్నూరి చెన్నయ్య డిమాండ్ చేశారు. స్థానిక అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో సమితి కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెలలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో రజక మహిళ అనూష అనే గర్భిణీ అనుమానాస్పద స్థితితో మృతి చెందిందని తెలిపారు. దీనిపై విచారించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినా పట్టించుకోలేదని చెప్పారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోతే ఈ నెల 30న చలో మహిళా కమిషన్ కార్యాలయం చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో తేరటి సామ్రాజ్యం, సాంబశివరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కొండవీడుకోట ఘటనలో ఇరు వర్గాలపై కేసులు

యడ్లపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి): పర్యాటక ప్రాంతమైన చారిత్రక కొండవీడుకోటలో ఇటీవల జరిగిన సంఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు యడ్లపాడు ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు. గుంటూరుకు చెందిన లక్ష్మీప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అటవీశాఖకు చెందిన ఔట్‌సోర్సింగ్ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. అలాగే కొండవీడుకోటలో అటవీశాఖకు చెందిన ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, వాచ్‌మెన్ ఆముదాల గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీప్రియ, ఆమె కుటుంబ సభ్యులపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదులపై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు

ఆదిత్య హృదయ పారాయణం



పారాయణం చేస్తున్న శ్రీ రంగనాయికి తదితరులు

గుంటూరు(తూర్పు), మే 28(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆధ్వర్యంలో ఆదిత్యహృదయ పారాయణం, శృంగార నైషధంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్ మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆధ్యాత్మిక ప్రవచకురాలు డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి ప్రవచిస్తూ భాగవత గోష్ఠితో ఆదిత్యహృదయ పారాయణం నిర్వహించారన్నారు. అనంతరం శృంగార నైషధంలోని ఇతివృత్తాన్ని తెలిపారు.

జీజీహెచ్‌కు వీల్‌ఛైర్స్ వితరణ



జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ యశస్వికి వీల్‌ఛైర్స్ అందజేస్తున్న నన్నపనేని రాజకుమారి

గుంటూరు(తూర్పు), మే 28(ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి మాజీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి నాలుగు వీల్‌ఛైర్స్‌ను అందజేశారు. స్థానిక బృందావన్ గార్డెన్స్, సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఈ వీల్‌ఛైర్లను జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వికి ఆమె అందించారు. అనంతరం కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రాజకుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూతలపాటి తిరుపతయ్య, మదమంచి నాగమల్లేశ్వరావు, కోగంటి బసవ నందికేశ్వరరావు, బండ్ల దశరథరామారావు, రావిపాటి శరత్ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

అహల్యాబాయి జీవితం... ఆదర్శనీయం

గుంటూరు(తూర్పు), మే 28(ఆంధ్రజ్యోతి): దేశంలో అనేక ఆలయాలను నిర్మించడంతో పాటు మహిళలు, రైతుల కోసం అనేక ఉద్యమాలు చేసిన అహల్యాబాయి హోల్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి నూకల మధుకర్ అన్నారు. స్థానిక అమరావతి రోడ్డు, హిందూ కళాశాలలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన అహల్యాబాయి హోల్కర్ త్రిశతాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిధిగా మధుకర్ మాట్లాడారు. కార్యక్రమంలో కటారి వాసుదేవనాయుడు, భజరంగ్ రామకృష్ణ, నడ్డి నాగమల్లేశ్వరి యాదవ్, జూపూడి దుర్గా భవాని, డాక్టర్ రాధ మాధవి, మకుటం శివ, జూపుడి రంగరాజు, పాండురంగ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ల సంఘం నేత బాబురావు హఠాన్మరణం

● సంతాపం తెలిపిన రాష్ట్ర, జిల్లా నాయకులు

ఏపీ ప్రభుత్వ వాహన డ్రైవర్ల జిల్లా సంఘం నేత బాబురావు పార్థివదేహాన్ని సందర్శిస్తున్న రాష్ట్ర సంఘం నాయకులు



గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం గుంటూరు జిల్లా నేత బాబురావు హఠాన్మరణం చెందారు. తమిళనాడులోని నాగపట్నం వెళ్లి తిరిగి వస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన మార్గమధ్యలోనే కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకొన్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కే చిరంజీవి, జిల్లా అధ్యక్షుడు వేంపాటి పాపారావు, వై నాగరాజు, మొగిలి గురవయ్య, కోటిరెడ్డి, నాగులు బుధవారం బాబురావు నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించారు. డ్రైవర్ల సంఘం తరుపున అంత్యక్రియలకు రూ.10వేల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.

మతిస్థిమితం లేని బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): రెండేళ్ల అనంతరం మతిస్థిమితం లేని బాలుడిని జిల్లా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం(ఎహెచ్‌టియు) కుటుంబసభ్యులకు అప్పగించింది. ఇంతకాలం సంరక్షించిన కార్మెల్‌మాత ఆశ్రమం నిర్వాహకులను, ఎహెచ్‌టియు పోలీసులను ఎస్పీ సతీష్‌కుమార్ అభినందించారు. రెండు సంవత్సరాల క్రితం పొన్నూరు బస్టాండ్ వద్ద మతిస్థిమితం లేని నవనాథ్ గంగారాం షిండే (15) జిల్లా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం మహిళా ఏఎస్సై బేబీరాణి గుర్తించి, అతని సంరక్షణార్థం గుంటూరులోని కార్మెల్ హోమ్‌లో చేర్పించారు. ఇన్నాళ్లు బాలుడి బాగోగులు చూస్తూ కార్మెల్‌హోమ్ ఇంచార్జి వీరశంకర్, మహిళా ఏఎస్సై బేబిరాణి అతని వేలిముద్రల ఆధారంగా ఆధార్‌కార్డును కనిపెట్టి తద్వారా అతని చిరునామా గుర్తించి మహరాష్ట్ర రాష్ట్రంలోని థానే జిల్లాలోని తిలక్‌నగర్‌లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అతని సోదరుడైన వైభవ్ గంగారాం షిండేకి ఆ బాలుడిని అప్పగించారు. దీనికి కృషి చేసిన వీరశంకర్, ఏఎస్సై బేబీరాణిని, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



మతిస్థిమితం లేని బాలుడిని సోదరుడికి అప్పగించిన ఏఎస్సై బేబిరాణి, కార్మెల్‌మాత హోం ఇన్‌చార్జ్ వీరశంకర్ తదితరులు

జూన్ 1న క్రికెట్ జట్ల ఎంపికలు

గుంటూరు(తూర్పు), మే 28(ఆంధ్రజ్యోతి): ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు, అరండల్‌పేట, మాజేటి గురవయ్య మైదానంలో జూన్ 1వ తేదీన క్రికెట్ జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు త్రీ కమిటీ సభ్యులు మనోజ్‌సాయి, మహతిశంకర్, బీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో భాగంగా అండర్- 19 బాలురు, బాలికల విభాగాల్లో, అండర్-15, 23 బాలికలు, సీనియర్స్ మహిళ విభాగాల్లో ఈ ఎంపికలు జరుగుతాయన్నారు. ఎంపికలకు హజరయ్యే క్రీడాకారులు జనన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు తీసుకురావాలని తెలిపారు.

ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, సత్తెనపల్లి

ఇ.పి.17/2022 ఇన్.ఓ.యస్. 326/2016

బిట్వీన్:

గద్దె ఉపేంద్ర మరియు డిక్రీ హోల్డర్

వెలుగోలు రాజేంద్రబాబు ....జడ్జిమెంటు డెటార్టు,

వెలుగోలు రాజేంద్రబాబు తండ్రి వెలుగోలు రంగారావు, చంద్రమౌళినగర్, 6/2వ లైను, డోరు నెం. 4-4-169, గుంటూరు సిటి మరియు గుంటూరు జిల్లా మరియు డి.యమ్.సి.

పై నెంబరు ఇ.పి.లో జె.డిఆర్ అనేక పర్యాయములు నోటీసులు (ఆర్డర్ 21 రూల్ 35) కోర్టు వారి ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పంపిననూ ఉద్దేశ్యపూర్వ కంగా ముట్టనందున శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా నోటీసు సర్వు అగుటకు గాను **ది.17.06.2025వ** తేదికి వాయిదా వేసినారు. కనుక ఇ.పిలో మీకు ఆక్షేపణలు ఉన్నయెడల ఆరోజు ఉదయం గం.10.30 ని.లకు స్వయంగాను లేక మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టువారి యెదుట హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల పై ఇ.పి.లో శ్రీ కోర్టువారు నిన్ను పిలచి ఎక్స్‌పార్టీ చేసి, పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది. నీ పరోక్షమున తగు ఉత్తర్వులను జారీచేసి దావాలోని షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని నీ స్థానే శ్రీ కోర్టువారు రిజిష్టరు చేయగలవారు అని కూడా తెలియపరచడమైనది.

నోట్: శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో వాయిదా తేది : 17.06.2025

ఇట్లు : **జూపూడి రంగ రాజు**
డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది, రైలు పేట, గుంటూరు సిటీ , గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్


వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ పుస్తకావిష్కరణ


వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ బుక్ చూస్తున్న అచ్చెన్నాయుడు


వేదికపై ఎమ్మెల్యే ఆర్.మాధవి, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి


రక్తదానం చేసిన వారికి షీల్డు అందిస్తున్న దృశ్యం


మహానాడులో ప్రత్యేక ఆకర్షణ ఎన్టీఆర్ వేషధారి...





పసుపు జాతర

రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడపగడపలో టీడీపీ నిర్వహిస్తున్న మహానాడు జనజాతరను తలపిస్తోంది. రెండోరోజు బుధవారం సైతం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో సందడి నెలకొంది. వందల కిలోమీటర్ల నుంచి యువకులు సైకిళ్లపై వచ్చి టీడీపీపై తమ అభిమానం చాటుకున్నారు. యువతులు, మహిళలు పసుపుచీరలు, పచ్చ తలపాగాలతో సందడి చేశారు. దాదాపు లక్షమందికి భోజన ఏర్పాట్లు చేశారు. 'ఆహో ఏమి రుచి.. తినరా మైమరచి' అంటూ అందరూ భోజనాలను ఆస్వాదించారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం'పాదయాత్ర అనుభవాలతో తీసుకొచ్చిన 'వాయిస్ ఆఫ్ నారా లోకేశ్' పుస్తకాన్ని నారా చంద్రబాబు ఆవిష్కరించడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. కడప నగరం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, వాహనాలతో కిటకిటలాడింది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.




మంత్రి సవిత ఆధ్వర్యంలో అనంతపురం నుంచి సైకిళ్లపై వచ్చిన కార్యకర్తలు






నోరూరించే వంటలు రెడీ...


మహానాడు ప్రాంగణం వద్ద వాహనాల రద్దీ


అనంతపురం నుంచి సైకిల్ ర్యాలీగా వచ్చిన వారితో మహిళలు


మేము విజిలేస్తే...


కార్యకర్తల ఉత్సాహం..


రక్తదానం చేస్తున్న కార్యకర్తలు


పోలీసు తనిఖీలు

సీటీ శాఖలో.. బదిలీల సందడి

- మార్గదర్శకాల కోసం ఉద్యోగుల ఎదురుచూపులు
- వైసీపీ హయాంలో సంస్కరణల పేరుతో అడ్డగోలు విభజన
- బదిలీలతోనైనా న్యాయం జరుగుతుందని నమ్మకం
- పదోన్నతులపై ఉద్యోగుల ఆశలు

వాణిజ్యపన్నులశాఖ కార్యాలయం



గుంటూరు, మే 28(ఆంధ్రజ్యోతి): కమర్షి యల్ టాక్స్ (సీటీ) శాఖలో ఉద్యోగుల బదిలీల సందడి ప్రారంభమైంది. పరిపాలనా సౌలభ్యంలో భాగంగా ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వాణిజ్యపన్నులశాఖలో ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయాల్సి ఉంది. జూన్ రెండో తేదీ నాటికి ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. కాగా బదిలీల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో నేటికీ మార్గదర్శకాలు విడుదల కాకపోవటంపై ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. సీటీశాఖకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలకు అనుగుణంగా బదిలీలు జరగనున్నాయి. కాగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీటీ శాఖలో సంస్కరణల పేరుతో అడ్డగోలుగా ఉద్యోగులను విభజించారు. రాష్ట్రంలో రీజనల్ కార్యాలయాల పేరుతో విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఆయా కార్యాలయాలకు గుంటూరు జోన్‌పరిధిలోని ఉద్యోగులను కేటాయించారు. ఫలితంగా గుంటూరు జోన్ పరిధిలోని గుంటూరు-1, 2 డివిజన్‌లతో పాటు ఒంగోలు, నెల్లూరు డివిజన్‌లలోని పలువురు ఉద్యోగులు ఏకంగా జిల్లాలు దాటి బదిలీపై వెళ్లాల్సి వచ్చింది. తాజా బదిలీల్లోనైనా ఆర్‌వో కార్యాల యాలకు వెళ్లిన ఉద్యో గులు తిరిగి సొంత డివిజన్‌లకు రావచ్చన్న ఆశల్లో ఉన్నారు. బదిలీల్లో తమకు కోరుకున్న స్థానాలకు వచ్చేందుకు ఉద్యోగులు విశ్వప్రయత్నాల్లో ఉన్నారు. మార్గదర్శ కాల కోసం ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే గుంటూరు జోన్‌పరిధిలో నాలుగు డీసీటీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు. 11 జీఎస్‌టీవో పోస్టులకు సంబంధించి పదోన్నతులు కల్పించాల్సి ఉందని తెలిపారు. బదిలీలపై ఆర్‌వో కార్యాలయాల నుంచి, ఇతర డివిజన్‌ల నుంచి అర్హులైన జీఎస్‌టీవోలు రావాల్సి ఉండగా, మరో ఐదుగురికి పదోన్నతి కల్పించాల్సి ఉంటుందని చెబుతున్నారు.

పదోన్నతులపై ఉద్యోగుల్లో ఆశలు

గుంటూరు జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న డీసీటీవోలు, జీఎస్‌టీవోల పోస్టులకు పదోన్నతులపై ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు. గతంలో గుంటూరు జోన్ నోడల్ జాయింట్ కమిషనర్‌గా ఓంకా ర్‌రెడ్డి హయాంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులను భారీగా పూర్తి చేశారు. అప్పటి నుంచి నేటి వరకు పదోన్నతుల ఊసే లేదని ఉద్యోగులు గుర్తుచేస్తున్నారు. జోన్ పరిధిలో అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తారా.. లేదా అన్న ఆందోళన ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశలు పెట్టుకున్నారు. ముందు పదోన్న తులా... లేదా బదిలీలా అని అర్హులైన ఉద్యోగులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

సంచలన కేసు.. సీఐతో విచారణా?

జంట హత్యలపై దర్యాప్తులో అధికారుల తీరుపై సందేహాలు

మాచర్లటౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అత్యంత సమస్యాత్మకమైన మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం గుండ్లపాడులో జరిగిన జంట హత్యల కేసు రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచేలోపే టీడీపీకి చెందిన ఇరువురు నేతలను అత్యంత పాశావికంగా హత్య చేయడం గమనార్హం. ఈ హత్య విచారణ సీఐ, ఎస్ స్థాయి వ్యక్తులతో కొనసాగిస్తున్నారు. జంట హత్యలు ఈనెల 24వ తేదీ సాయంత్రం బైకుపై వెళ్తున్న టీడీపీ నేతలు జెవిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ మొద్దయ్య, అతని సోదరుడు కోటేశ్వరరావులను పథకం ప్రకారం ప్రస్తుతం ఇదే పార్టీలో ఉన్న ప్రత్యర్థులు రెక్కీ నిర్వహించి పక్కా సమాచారంతో బోదలవీడు గ్రామ శివారులో స్కార్పియో వాహనంతో ఢీకొట్టించి పడిపోయిన పిదప బండరాళ్లతో మోది హత్య చేసి పారిపోయారు. ఈ సంఘటనపై ఇటు అధి కార పార్టీ ముఖ్యమంత్రి, అటు ప్రతిపక్ష పార్టీ మాజీ ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన ఈ కేసు విచారణ కిందిస్థాయి అధికారులకిచ్చి దర్యాప్తు చేపిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు కేసుల్లో...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటీవల ఒంగోలులో టీడీపీకి చెందిన ముప్పవరపు వీరయ్యచౌదరి హత్య కేసు సంచలనం కలిగించింది. ఆర్థిక, రాజకీయ కారణాలతో జరిగిన ఈ హత్య మూలాలను, దోషులను పట్టుకునేందుకు డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ జరిపించి నిగ్గు తేల్చారు. అలాగే నెల్లూరు జిల్లాలో ఫైనాన్షియల్ సెటిల్‌మెంట్‌లో జరిగిన ఓ హత్య కేసు మిస్టరీని చేధించేందుకు డీఎస్పీ స్థాయి అధికారిణి నియమించారు. అలాగే నరసరావుపేటలో సాయిసాధన చిట్‌ఫండ్ కంపెనీ కుంభకోణంలో సీఐడీ పర్యవేక్షణకు ప్రత్యేక దర్యాప్తు బృంద అధికారిగా డీఎస్పీ స్థాయి అధికారిణి నియమించారు. కానీ మాచర్ల నియోజకవర్గంలో జరిగిన జంట హత్యల కేసులో విచారణ కిందిస్థాయి అధికారులకిచ్చి జరిపించడంపై పల్నాడు ప్రజలు పెదవి విరుస్తున్నారు. కేసును త్వరితగతిన విచారణ జరిపి దోషులను పట్టుకొని చట్టం ముందు నిలబెట్టాలని పల్నాడు ప్రజలు కోరుతున్నారు.

జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్‌గా విజయలక్ష్మి



గుంటూరు(లీగల్), మే 28(ఆంధ్రజ్యోతి): జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్‌గా కుమ్మమూరు విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్న సునీత నియామకం నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని హైకోర్టు రద్దు చేయడంతో ఆమె స్థానంలో ప్రస్తుతం కమిషన్ సభ్యురాలుగా 2022 ఫిబ్రవరి 22 నుంచి పనిచేస్తున్న విజయలక్ష్మికి అఫీషియేట్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించారు. నాగార్జున యూనివర్సిటీలో బీకాం డిగ్రీ చదివిన ఆమె కర్ణాటకలోని గుల్బర్గా యూనివర్సిటీలో 1991లో న్యాయ శాస్త్రంలో పట్టాపుచ్చుకున్నారు. 1992లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో న్యాయ వాదిగా నమోదై తన అన్న కుమ్మమూరు కృష్ణ కిషోర్‌తో కలిసి న్యాయవాదిగా గుంటూరు జిల్లా కోర్టులలో న్యాయవాదిగా పనిచేశారు. 22 ఫిబ్రవరి 2022 నుంచి జిల్లా కన్స్యూమర్ కమిషన్ సభ్యురాలిగా నియమితులై పనిచేస్తున్నారు.

అత్యాచార యత్నం కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు

పెదనందిపాడు, గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): పెదనందిపాడులో వృద్ధురాలిపై అత్యాచార యత్నానికి పాల్పడిన కేసులో నిందితుడు పాలపర్తి మంజు (21)కు కోర్టు ఐదేళ్ళ జైలు... రూ.ఐదువేల జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే...... 2024 మార్చి నెలలో పెదనందిపాడులో ఒంటరిగా నివాసం ఉంటున్న 85 సంవత్సరాల వృద్ధురాలిపై తెల్లవారు జామున సుమారు 3.00 గంటల సమయంలో ఆమె నివాసం ఉంటున్న పూరి గుడిసెలోకి అదే గ్రామానికి చెందిన పాలపర్తి మంజు అనే అతను అక్రమంగా ప్రవేశించి ఆమెపై దాడి చేసి ఆమెను బలాత్కారం చేయబోయాడు. వృద్ధురాలు నిందితుడిని గట్టిగా నెట్టి పెద్దగా కేకలు వేయగా అతడు అక్కడ నుంచి తప్పించుకుని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు జరిగిన ఘటనకు సంబంధించి అప్పటి పెదనందిపాడు ఎస్సై రాజ్ కుమార్ పలు సెక్షన్ల కింద అత్యాచార యత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును సమగ్ర విచారణ జరిపి భౌతిక, సాంకేతిక ఆధారాలను "మహిళపై జరిగిన నేరాలను విచారించే 5వ అదనపు న్యాయస్థానం" వారికి సమర్పించగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి కే నీలిమా నిందితుడిని నేరస్తుడుగా నిర్ధారించి అతనికి ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. ఐదువేలు జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నేరం జరిగిన కేవలం 15 నెలల్లోనే నిందితునికి శిక్షపడే విధంగా పోలీసులు కృషి చేసారన్నారు. నిందితుడికి శిక్షపడుటలో తమ వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లపు కృష్ణారావును, కేసుకు సంబంధించిన విచారణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన సీఐ నరసింహారావును, ప్రస్తుత పెదనందిపాడు ఎస్సై మధుపవన్‌ను, కోర్టు కానిస్టేబుల్ షడ్రక్‌ను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించండి

● జిల్లా జడ్జి కల్యాణ చక్రవర్తి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి సాయి కల్యాణ చక్రవర్తి

గుంటూరు(లీగల్), మే 28(ఆంధ్రజ్యోతి): జూలై 5న జరగబోవు లోక్ అదాలత్‌లో మోటార్ వెహికల్ ఆక్సిడెంట్, ఫైనాన్స్ కంపెనీల కేసులు ఎక్కువ సంఖ్యలో పరిష్కరించడానికి కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీ సాయి కల్యాణ్ చక్రవర్తి సూచించారు. బుధవారం ఆయన తన తోటి అదనపు జిల్లా జడ్జిలతో కలిసి ఇన్సూరెన్స్, ఫైనాన్స్ కంపెనీల అధికారులు, కంపెనీ న్యాయవాదు లతో సమావేశం నిర్వహించారు. వివిధ సంస్థల ప్రతినిధులతో మాట్లాడి వారి సహకారంతో కేసుల సత్వర పరిష్కారానికి తీసు కోవలసిన చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో అదన పు జిల్లా జడ్జిలు వి.ఎ.ఎల్.సత్యవతి, జీ చక్రపాణి, రుద్రపాటి శరత్ బాబు, కే నీలిమ, సీహెచ్‌వీఎన్ శ్రీనివాసరావు , షమీ పర్వీన్ సుల్తానా బేగం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై సూర్యనారాయణతో పాటు పలు ఇన్సూరెన్స్ కంపెనీల అధికారులు న్యాయవాదులు పాల్గొన్నారు.

9 లక్షల మందికి యోగాపై అవగాహనే లక్ష్యం

◆ యోగాంధ్ర-2025లో ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ ◆ ఉండవల్లి గుహల వద్ద ఆసనాలు


యోగాసనాలు వేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ, చిల్లపల్లి, అధికారులు

తాడేపల్లి (ఉండవల్లి), మే 28 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని గుంటూరు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ అన్నారు. తాడేపల్లి మండలం లోని ప్రపంచ ప్రఖ్యాత ఉండవల్లి గుహలవద్ద బుధవారం నిర్వ హించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవ తేజ, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావులు పతంజలి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి.. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా శిక్షకులు అందరితో యోగా చేయించారు. ఈ సందర్భంగా భార్గవతేజ మా ట్లాడుతూ జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్క రించుకుని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర 2025 ద్వారా రాష్ట్ర ప్రజల కు మే 21 నుంచి జూన్ 21వరకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఉండవల్లి గుహ ల వద్ద ఐదు వందల మందితో యోగా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ఆధ్యాత్మిక ప్రదేశాలకు గుర్తింపు తీసుకురావడమే యోగాంధ్ర 2025 ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మందికి యోగాపై అవగాహన కల్పించడం సీఎం చంద్రబాబు ఉద్దేశ్య మన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల జిల్లా స్థాయిలో 9 లక్షల మందికి యోగాపై అవగాహన కల్పించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవుని దైనందిన జీవితంలో పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి, ఆర్థిక పరమైన సమస్యల ఒత్తిడి అనేది సర్వసాధారణంగా మారిపోయిందని, ఈ పరిస్థితుల్లో రోజూ ఒక అర్ధగంట యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా టూరిజం ఆఫీసర్ శ్రీరమ్య, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ అనిత, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, అసిస్టెంట్ కమిషనర్ జీ శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, తాడేపల్లి తహశీల్దార్ డీ సీతారామ య్య, ఏఈలు, డీఈలు, సర్వేయర్లు సచివాలయ సిబ్బంది, వివిధ కాలేజీల విద్యార్థులు, యోగా ట్రైనర్లు, ఎన్‌డీఏ కూటమి నేతలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

గుంటూరు రూరల్ వార్తలు

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల, మే 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక పసుపు మార్కెట్ యార్డులో బుధవారం జరిగిన వేలంలో 629 బస్తాల పసుపు విక్రయాలు జరిగాయి. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.9,550 గరిష్ఠధర రూ.10,471 మోడల్‌ధర రూ.10,000 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.9,550, గరిష్ఠ ధర రూ.10,471 మోడల్‌ధర రూ.10,000 పలికాయి.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

● కమిషనర్ అలీం బాషా

మంగళగిరి, మే 28 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది వర్షాకాలం ఆరంభం కాబోతున్న నేపథ్యంలో ఎంటీఎంసీ అధికారులు, సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ అలీం బాషా సూచించారు. మంగళగిరి ఈద్గా కల్యాణ మండపంలో బుధవారం ఎంటీఎంసీ పరిధిలోని ఏఎన్ఎంలు, పారిశుధ్య కార్యదర్శులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఫ్రైడే-డ్రైడే, దోమల నివారణ తదితర అంశాలను వివరించారు. కమిషనర్ అలీం బాషా మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, టైఫాయిడ్, డెంగీ, వైరల్ ఫీవర్లు, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఫ్రైడే-డ్రైడే పాటించాలని సూచించారు. ఇందిరానగర్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ అనూష మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య సేవలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అసిస్టెంట్ కమిషనర్ ఎంపీహెచ్ఈవో తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య

ప్రత్తిపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఐటీఐ చదువుతున్న విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ప్రత్తిపాడులో జరిగింది. ప్రత్తిపాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రత్తిపాడుకు చెందిన మన్నవ స్టాలిన్ (17) తెక్కెళ్లపాడులోని ఒక కళాశాలలో ఐటీఐ చదువుతున్నాడు. అయితే కళాశాలకు సెలవులు కావడంతో ఇంటి వద్దనే ఉంటున్న స్టాలిన్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి వరండాలోని ఫ్యానుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆత్మహత్యకు గల కారణాలు ఏమీ తెలియలేదు. ఈ మేరకు ప్రత్తిపాడు పోలీసులకు తండ్రి జేమ్స్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం

తాడేపల్లి టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని బుధవారం పోలీసులు కొనుగొన్నారు. ప్రకాశం బ్యారేజి 21వ కానా వద్ద నదిలో తేలుతున్న మృతదేహాన్ని స్థానికుల సమాచారం మేరకు బయటకు తీయించారు. మృతుడికి సుమారు 40వ సంవత్సరాల వయస్సు ఉండవచ్చని, ఒంటిపై నలుపు రంగు ఫుల్ డ్రాయర్ ఉందని, మరే ఇతర వివరాలు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. సుమారు రెండు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చునని భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే తాడేపల్లి పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

మహిళల సమస్యలపై అవగాహన సదస్సు

దుగ్గిరాల, మే 28(ఆంధ్రజ్యోతి): సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా మహిళలు రుతుక్రమ సమయంలో ఎదుర్కొనే సమస్యల నుంచి ఊరట లభిస్తుందని దుగ్గిరాల పీహెచ్‌సీ డాక్టర్ ఇందిర అన్నారు. దుగ్గిరాలలోని ప్రాథమిక ఉపకేంద్రంలో మహిళలకు అవగాహన కల్పించారు. రుతుక్రమ సమయాల్లో వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. ఎంఎల్‌హెచ్‌వో బుజ్జి, జే శ్యామల, ఆశా కార్యకర్తలు, ఆరోగ్యకేంద్ర సిబ్బంది, పలువురు మహిళలు పాల్గొన్నారు.

నేడు వేణుగోపాలస్వామి దేవస్థాన వార్షిక వేడుకలు

పెదనందిపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అన్నవరంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థాన వార్షిక వేడుకలు గురువారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం మూలమంత్ర హోమాలు, అష్టబంధ ప్రయోగం, మహాశాంతి హోమాలు అర్చకులు నిర్వహించారు. స్వామివారికి విశేష పూజలు చేసి, ప్రత్యేకంగా అలంకరించారు. గురువారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు, అనంతరం గ్రామస్థులు, దాతల సహకారంతో అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్‌కి ఘన నివాళి


పెదవడ్లపూడిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు


ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నిశాంత్ కుమార్, రాహుల్‌దేవ్ శర్మ

మంగళగిరి సిటీ, మే 28 (ఆంధ్రజ్యోతి): సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను పేదల దరిచేర్చిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచిపోయారని పలువురు నేతలు పేర్కొన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి, బస్టాండు వద్ద గల ఎన్టీఆర్, ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తే.. చంద్రబాబు తెలుగు ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారని చెప్పారు. మంగళగిరి 2, 3, 14 వార్డుల్లో ఎన్టీఆర్ చిత్రపటాలకు నేతలు నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నేతలు జొన్నాదుల బాలకృష్ణ, వాకా మాధవరావు, జంజనం వెంకట సుబ్బారావు, వింజమూరి ఆషాబాల, ఆకుల ఉమామహేశ్వరరావు, అన్నం నాగబాబు, మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ, వెలగపాటి విలియం, గోవాడ రవి, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. పెదవడ్లపూడిలోని పంచాయతీ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు ఘననివాళి అర్పించారు. టీడీపీ సీనియర్ నేత మాదల రమేష్‌బాబు, గ్రామ అధ్యక్షుడు యేళ్ల శివరామయ్య, నేతలు చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, అన్నే చంద్రశేఖర్, యేమినేని సుధాకర్, జాలాది దానియేలు, బోయపాటి రమేష్, అబ్రహం, మొద్దుకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాజలో జరిగిన కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, జనసేన గ్రామ అధ్యక్షుడు అప్పికట్ల వెంకటరత్నం నాయుడు, బీజేపీ అధ్యక్షుడు కారుమూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంగళగిరిలోని ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాష్ట్ర కార్యాలయంలో ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. మంగళగిరి ఆటోనగర్‌లోని ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.


ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న చిల్లపల్లి శ్రీనివాసరావు


ఎనుమాకలో ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నేతలు

● తాడేపల్లి టౌన్/తాడేపల్లి (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణం, మండలంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వ హించారు. పట్టణంలోనూ, పట్టణ పరిధిలోని బ్రహ్మా నందపురం, అంబేద్కర్ సెంటర్లలో టీడీపీ నేతలు కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ సంక్షే మ పథకాలకు ఆద్యుడు స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నేతలు కొంరపాటి విజయ కుమార్, మేకా పుల్లారెడ్డి, బెజ్జం రామకృష్ణ, కంచర్ల శివప్రసాద్, కొంరపాటి రమణ, నాగేశ్వరరావు, బాబూ రావు, నాగరాజు, చెన్నయ్య, నరసింహరావు, దుర్గారా వు, కుమార్, సైదులు, అన్నెం కుసుమ, కళ్లం బాపి రెడ్డి, శివుడు, అల్లాభక్షు, శివ తదితరులు పాల్గొన్నా రు. కాగా పెనుమాకలో బొడ్డాయి సెంటర్‌వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, గ్రామ అధ్యక్షుడు పాలెపు వీరంద్రనాథ్ గజ మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. గ్రామంలోని పలు చోట్ల ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో పఠాన్ జానీఖాన్, లక్ష్మీనారాయణ, బాలకోటేశ్వరరావు, కళ్లం అనంతశివారెడ్డి, కోటా స్వర్ణలత, లక్ష్మీ ప్రసన్న, దండమూడి ఉమామహేశ్వరరావు, మన్నవ శ్రీనాథ్, మన్నవ రామారావు, సదాశివరావు, కొల్లి నాగార్జున, ఏసురత్నం, నాగరాజు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. ప్రాతూరులో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామ అధ్యక్షుడు అరవపల్లి శ్రీనివాస్ శంకుస్థాపన నిర్వహించారు. నేతలు పాటిబండ్ల నరసింహారావు, రాము, వెంకటేశ్వరరావు, చొక్కా మధు, జోషి, మాణిక్యరావు, లక్ష్మీ, దావులూరు అనిల్, చొక్కా మధు బ్రదర్స్, రూతమ్మ, ప్రసాద్, బాబూరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు. కుంచనపల్లి టీడీపీ కార్యాలయంలో జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో శేషంశెట్టి శ్రీనివాసరావు, కోలంటి మహేష్, దాసెట్టి అరుణ, గుంటుపల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి గర్వించ దగిన వ్యక్తి ఎన్టీఆర్


పుల్లడిగుంటలో ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

వట్టిచెరుకూరు, మే 28 (ఆంధ్రజ్యోతి) : తెలుగు జాతి ఖ్యాతిని దశ దిశలా చాటిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టీడీపీ నాయకులు కొనియాడారు. మండల వ్యాప్త గ్రామాల్లో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా పలు గ్రామాల్లో స్వీట్లు పంపిణీ చేశారు. మండల వ్యాప్త గ్రామాల్లోని ఎన్‌టీఆర్ విగ్రహాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చిత్రపటాలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పుల్లడిగుంటలోని కార్యక్రమంలో మండల అధ్యక్షులు మన్నవ పూర్ణచంద్రరరావు, యంపరాల కిషోర్, మాజీ సర్పంచ్ ఉప్పుటూరి గోవిందు, యడ్లపల్లి వీరయ్య, ఉప్పుటూరి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

● కాకుమాను, మే 28(ఆంధ్రజ్యోతి): తెలుగు వారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చింది టీడీపీ వ్యవస్థాక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు అని టీడీపీమండల అధ్యక్షుడు మామిళ్లపల్లి రాంగోపాల్ అన్నారు. బుధవారం మండల వ్యాప్తంగా నటరత్న, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాకుమానులో ఎన్టీఆర్ విగ్రహానికి నల్లమోతు పూర్ణచంద్రరావు, ప్రసాద్, సత్యవతి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీకే పాలెం, చిన్నలింగాయపాలెం, పెద్దివారిపాలెం, కొండబాలవారిపాలెం, గరికపాడు, గార్లపాడు తదితర గ్రామాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఎంపీడీవో యుగకీర్తి, తహసీల్దార్ వెంకటస్వామి, తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

● ప్రత్తిపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గొట్టిపాడులో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కోయవారిపాలెంలో భారీ అన్నదానం నిర్వహించారు.


తిక్కిరెడ్డిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పార్టీ నాయకులు

● పెదనందిపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని ఆయా గ్రామాల్లో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహ, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, మాజీ జడ్పీటీసీ బత్తిని శారదావేణు, సంగం డెయిరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షుడు రావి శివరామకృష్ణయ్య, బండి నాగబాబు, నాయకులు కట్టా రామరాజు, తెలుగురైతు కార్యదర్శి మోపర్తి చెంచయ్య, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు చాగంటి సత్యహర్ష, కాంద్రు ప్రసాద్, మొవ్వా నవీన్, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

ఆర్నెల్లలో అందుబాటులోకి టిడ్కో పార్కు

● ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా


శంకుస్థాపనలో పాల్గొన్న ఎంటీఎంసీ అధికారులు, కూటమి నాయకులు

మంగళగిరి సిటీ, మే 28 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి నగర ప్రజలకు మరో ఆరు నెలల్లో అద్భుతమైన పార్కు అందుబాటు లోకి రానుందని ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా తెలిపారు. మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని టిడ్కో సముదాయాల వద్ద నూతనంగా నిర్మించనున్న పార్కుకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీం బాషా మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన మూడు ఎకరాలు, ఏపీఐఐసీకి చెందిన మరో మూడు ఎకరాలు కలిపి మొత్తం ఆరు ఎకరాల విస్తీర్ణంలో పార్కు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. రూ.9 కోట్ల వ్యయంతో ఈ పార్కును నిర్మించనున్నట్లు వెల్లడించారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ పార్కు నిర్మాణాన్ని చేపడుతుందని, వచ్చే ఫిబ్రవరి నాటికి పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. అడిషనల్ కమిషనర్ శకుంతల మాట్లాడుతూ మంగళగిరి అభివృద్ధి చెందుతున్నప్పటికీ సరైన పార్కులు లేవన్నారు. ఈ కొరతను తీర్చేందుకు మంత్రి లోకేశ్ సూచనలతో టిడ్కో గృహాల వద్ద ఆరు ఎకరాల విస్తీర్ణంలో పార్కు నిర్మాణం జరగబోతుందని చెప్పారు. కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ పట్టణ ఉపా ధ్యక్షుడు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్య దర్శి షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, జనసేన నేత కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో రక్తదానం



ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకుంటున్న వాసిరెడ్డి జయరామయ్య

తాడికొండ, మే 28(ఆంధ్రజ్యోతి): కడపలో రెండు రోజులుగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో తాడికొండ, తుళ్లూరు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు రక్తదానం చేశారు. ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో టీడీపీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి జయ రామయ్య, బండ్ల కోటేశ్వరరావు, జొన్నలగడ్డ కిరణ్, కాటా అప్పారావు, బండ్ల పట్టాభిరామయ్య, బాబి, బెంగళూరు సాంబయ్య, హరికృష్ణ తదితరులు రక్తదానం చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన రైల్వే అధికారులు


మంగళగిరి రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న అధికారుల బృందం

మంగళగిరి, మే 28 (ఆంధ్రజ్యోతి): అమృత్ భారత్ నిధులతో మంగళగిరి రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను అధికారుల బృందం బుధవారం పరిశీలించింది. డీఆర్ఎం సుదేశన్ సేన్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం స్టేషన్ మొత్తాన్ని కలియతిరిగి అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. రూ.12.56 కోట్ల వ్యయంతో మంగళగిరి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. సర్క్యులేటింగ్ ఏరియా, ప్లాట్‌ఫారంలు, ప్రయాణీకులు వేచివుండే గదులు, కోచ్ ఇండికేషన్ బోర్డులు, పార్కింగ్ ఏరియాలను అభివృద్ధి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎం సైమన్, సీనియర్ డీఈఎన్ కోఆర్డినేషన్ జేవీ అనూష, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ మనోహర్‌రెడ్డి, శక్తి, కమలాకరబాబు తదితరులు పాల్గొన్నారు.

మహానాడుకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

తాడికొండ, మే 27: కడపలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి మండల గ్రామాల నుంచి టీడీపీ నాయకులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు చిగురుపాటి అనూప్, నిడుముక్కల గ్రామ అధ్యక్షుడు బండ్ల శ్రీకాంత్ మహానాడులో వలంటీర్లుగా సేవలందిస్తున్నారు. మండల అధ్యక్షుడు ప్రసన్నకుమార్, మధుసూదనరావు, కృష్ణారావు, పూర్ణచంద్రరావు తదితరులు వెళ్లారు


కడప మహానాడులో మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ బుధవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. - మంగళగిరి

మహానాడుకు తరలివెళ్లిన మండల నాయకులు


మహానాడులో చంద్రగిరి ఎమ్మెల్యే నానితో మండల నాయకులు

కాకుమాను, మే 28(ఆంధ్రజ్యోతి): కడపలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి మండల నాయకులు బుధవారం హాజరయ్యారు. మహానాడుకు తరలివెళ్లిన పార్టీ నాయకులలో సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి, తెలుగురైతు ప్రధాన కార్యదర్శి నక్కల అగస్టీన్, కొమ్మూరు టీడీపీ నాయకులు ధనరాజ్, మోషే, తదితరులు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి మండలంలో పార్టీ బలోపేతానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను గురించి వివరించారు.

ఎన్‌టీఆర్ చిరస్మరణీయుడు : ఎంపీపీ జబీన్


ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు, అధికారులు, వేదికపై మాట్లాడుతున్న ఎంపీపీ జబీన్

దుగ్గిరాల, మే 28 (ఆంధ్రజ్యోతి): తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ దశ దిశల చాటిచెప్పిన ఎన్‌టీ రామారావు చిరస్మరణీయుడని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దుగ్గిరాల, చిలువూరు గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. అనంతరం, స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణపై దృష్టి సారించిన ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ రిజర్వేషన్ కల్పించి సామాజిక న్యాయం దిశగా తొలి అడుగు వేశారన్నారు. మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత ప్రసంగించారు. పార్టీ కార్యాలయం, రైలుపేట ఎన్టీఆర్ పురవేదిక, శివాలయం సెంటర్, జంపాల కాంప్లెక్స్‌ల వద్ద జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీపీ ఉన్నం ఝాన్సీరాణి, వల్లూరు నరసింహారావు, సర్పంచ్ కుషీబాయి, ఎంపీటీసీ సభ్యులు రోజమరియమ్మ, నక్కా చిరంజీవి, పర్వతనేని హర్ష, పసుపులేటి రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు. చిలువూరులో సర్పంచ్ చిలువూరు మాణిక్యం, ఎంపీటీసీ రోజమరియమ్మ తదితరులు, తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సునీత, డీటీ కనకదుర్గ, ఆర్ఐ త్రివేణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు


ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు

తాడికొండ, మే 28(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థపకుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు మండలంలో టీడీపీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు ఎద్దూరి హనుమంతరావు మాట్లాడుతూ ఎన్టీఆర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మండలపరిధిలోని బండారుపల్లి, పాములపాడు, మోతడక, లాం, పొన్నెకల్లు, దామరపల్లి, పణిదరం, కంతేరు, రావెల తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● తాడికొండ, పొన్నెకల్లు, పాములపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో..

లాంఫాం(తాడికొండ), మే 28(ఆంధ్రజ్యోతి): తెలుగువారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనుభావుడు నందమూరి తారక రామారావు అని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ శారద జయలక్ష్మి కొనియాడారు. విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ జీ రామచంద్రరావు, విశ్వవిద్యాలయం అధికారులు పాల్గొన్నారు.

కారణజన్ముడు నందమూరి తారకరామారావు

తుళ్లూరు, మే 28(ఆంధ్రజ్యోతి): మండలంలో ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు టీడీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు పూలదండలు వేసి నివాళి అర్పించారు. తుళ్లూరు గీతామందిరం, లైబ్రరీ సెంటర్లలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు, శాఖమూరులో, దొండపాడులో ఎన్టీఆర్ జయంతి వేడుకులు నిర్వహించారు. రాయపూడి, మందడం, బోరుపాలెం, వడ్డమాను, అనంతవరం, నెక్కల్లు పెదపరిమి, వెంకటపాలెం, మల్కాపురం, వెలగపూడి, ఐనవోలు తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్ర హాలకు, చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళి అర్పించారు.

● ఫిరంగిపురం, మే 28 (ఆంధ్రజ్యోతి):విశ్వ విఖ్యాత నట సార్వ భౌమ ఎన్‌టీఆర్ తెలుగు జాతి చరిత్రగా ఉన్నారని మండల టీడీపీ అధ్యక్షులు మండవ నరసింహారావు అన్నారు. బుధవారం ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా ఫిరంగిపురంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కా ర్యక్రమంలో కటికల అప్పారావు, కే యోహాన్, పీ లూర్దయ్య, పాకనాటి సుబ్బారెడ్డి, ఇందూరి పుల్లారెడ్డి, బందనాథం సతీష్ పాల్గొన్నారు.


ఫిరంగిపురంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన మండవ నరసింహారావు తదితరులు

అక్షితకు నాట్య మయూరి అవార్డు ప్రదానం


నాట్య మయూరి అవార్డును అందుకుంటున్న అక్షిత

మంగళగిరి, మే 28 (ఆంధ్రజ్యోతి): కూచిపూడి నృత్యంలో అద్భుత ప్రదర్శన ఇచ్చిన మంగళగిరికి చెందిన మునగాల గేయ అక్షితకు నాట్య మయూరి అవార్డు లభించింది. పాత మంగళగిరికి చెందిన మునగాల మురళీకృష్ణ, మౌనిక దంపతుల కుమార్తె అక్షిత స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్లో 9వ తరగతి చదువుతుంది. విజయవాడలో శ్రీవాగ్దేవి కూచిపూడి నృత్యాలయంలో సప్పా శివకుమార్ వద్ద అక్షిత శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందుతుంది. గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో కళానిలయం ఆధ్వర్యాన ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి 40వ శాస్త్రీయ, పాశ్చాత్య సంగీత, నృత్య పోటీల్లో పాల్గొన్న అక్షిత కూచిపూడి-ఏ గ్రూపులో భామా కలాపం నృత్య ప్రదర్శనకు గాను ప్రథమ బహుమతిని సాధించింది. కళానిలయం ఆధ్వర్యంలో అక్షితకు మంగళవారం నాట్య మయూరి అవార్డును ప్రదానం చేశారు. అక్షితను పలువురు ప్రముఖులు అభినందించారు.

పొగాకు ఉత్పత్తులతో ప్రజలకు, పర్యావరణానికి హాని

దుగ్గిరాల, మే 28 (ఆంధ్రజ్యోతి): పొగాకు ఉత్పత్తులతో ప్రజలకు, పర్యావరణానికి హాని కలుగుతుందని దోస్త్ అధ్యక్షుడు మిక్కిలినేని గాంధీ అన్నారు. దుగ్గిరాలలోని శివాలయం సెంటర్లోని బస్టాండ్ ఆవరణలో పొగాకు ఉత్పత్తులతో కలిగే అనర్థాలపై కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. గాంధీ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులతో వచ్చే ప్రాణాంతక జబ్బులతో ఏటా ప్రపంచ వ్యాప్తంగా 80లక్షల మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు తాడిబోయిన రామస్వామి మాట్లాడుతూ పొగాకులో ఉండే నికోటిన్‌తో రక్తపోటు, పక్షవాతం, అల్సర్ వంటి అనారోగ్యాలు కలుగుతాయన్నారు. జెట్టి బాలరాజు మాట్లాడుతూ ఏటా భారతదేశంలో పొగతాగే అలవాట్లున్న 13లక్షల మంది వరకు మృత్యువాత పడుతున్నారన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వర రావు, జాగృతభారతట్రస్ట్ అధ్యక్షుడు పసుపులేటి గణేష్, షేక్ సుభాని, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ద్విచక్రవాహనం ఢీకొని సైకిలిస్టుకు గాయాలు

తెనాలి రూరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): సైకిల్‌పై వస్తున్న వృద్ధుడిని ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహం ఢీకొనటంపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఆనంద్ తెలిపారు. మండలంలోని ఖాజీపేటకు చెందిన కె.నరహరి సైకిల్‌పై కొలకలూరు పొలానికి వెళ్లి తిరిగి వస్తున్నాడు. ఇదే క్రమంలో కొలకలూరుకు చెందిన ముగ్గురు మైనర్లు ద్విచక్రవాహనంపై వచ్చి ఎదురుగా ఢీకొట్టారు. దీంతో నరహరికి తీవ్రగాయాలయ్యాయి. తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించగా అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యంకోసం గుంటూరుకు రిఫర్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆనంద్ పేర్కొన్నారు.



మహిత కళాశాలను ప్రారంభిస్తున్న రాజకుమారి

మహిత జూనియర్ కళాశాల బ్రాంచ్ ప్రారంభం

తెనాలి అర్బన్, మే 28 (ఆంధ్రజ్యోతి): బాలాజీరావుపేటలో ఏర్పాటుచేసిన మహిత జూనియర్ కళాశాల బ్రాంచ్‌ను మహిళ కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి బుధవారం ప్రారంభించారు. కళాశాల విద్యలో మంచి బోధన అందిస్తూ పట్టణంలో అనతి కాలంలోనే మరో బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పట్టణంలోని విద్యార్థులకే కాకుండా గ్రామాల నుంచి వచ్చే వారికి కూడా అందుబాటులో ఉంటుందన్నారు. రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్ దగ్గరలో కళాశాల ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అన్నారు. గత పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై కళాశాలకు ఆదరణ పెరగడం యాజమాన్యం, సిబ్బంది, అధ్యాపకుల కృషికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో నన్నపనేని ముకుందరావు, కొలసాని రాజశేఖర్, స్వరూపరాణి, ఆంజనేయులు, కొలసాని రాంచంద్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లతో పోలీసులు పాశవికంగా వ్యవహరించారు: కేవీపీఎస్

తెనాలి అర్బన్, మే 28 (ఆంధ్రజ్యోతి): రౌడీషీటర్లతో పోలీసులు పాశవికంగా వ్యవహరించారని విధులు నుంచి తక్షణమే తప్పించాలని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. బుధవారం ఐతానగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, కారుమంచి సునీల్, ములకా శివసాంబిరెడ్డి, అప్పారావు, నవీన్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే 2 ఏళ్లు జైలుశిక్ష

● ఎంపీడీవో చంద్రశేఖరరావు

పొన్నూరు టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఇందుకు ఎవరైనా ప్రోత్సహిస్తే 2 ఏళ్లు జైలు శిక్ష రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకూ జరిమానాలు ఉంటాయని పొన్నూరు ఎంపీడీవో జి. చంద్రశేఖరరావు చెప్పారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బాల్యవివాహాలు నిరోధక చట్టం, బాలకార్మిక నిర్మూలన, పోక్సో యాక్టు వంటి చట్టాలపై మండలస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. క్రాఫ్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సీడీపీవో వెంకటరమణ, ఏపీఎం జ్యోతిబాబు, క్రాఫ్ కో ఆర్డినేటర్ సమీర్‌కుమార్ తదితరులు పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది, మహిళా పోలీసులు, క్రాఫ్ సీఎస్‌సీలు తదితరులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉపేక్షించేదిలేదు

● పొన్నూరు అర్బన్ సీఐ వీరానాయక్

పొన్నూరు టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పొన్నూరు అర్బన్ సీఐ ఎల్.వీరానాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద మట్కా ఆడుతున్నారని అందిన విశ్వసనీయ సమాచారంతో ఆకస్మిక దాడులు నిర్వహించారు. మట్కా ఆడుతున్న ముగ్గురు నిందితులు నారాయణ శ్రీనివాసరఆంజనేయులు, కనిశెట్టి వెంకట సుబ్బారావు, సయ్యద్ కరిముల్లాలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1800 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితులకు సీఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



తెనాలి టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు

తెనాలి అర్బన్, మే 28 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత ఎన్టీఆర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి సబ్ కలెక్టర్ సంజన సింహ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఆయన కృషి చేశారని చెప్పారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని యడ్లపాటి సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. శాఖమూరి చందు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బసవపున్నయ్య, చంద్రం, మురళి, శ్రీనివాస్, శ్రావణి, నిరూప్, కృష్ణమూర్తి, ఆదినారాయణ పాల్గొన్నారు.



కొల్లిపరలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

● తెనాలి, మారీసుపేట: పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక కౌన్సిల్ సభ్యులతో కలసి నందమూరి తారక రామారావు 102వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, కౌన్సిలర్లు పసుపులేటి త్రిమూర్తి, దేసు యుగంధర్, అన్నం పిన్నారావు, బోయపాటి ఆరుణ, దివి అనిత, క్రొత్రపాటి లక్ష్మి, జి మానస రెడ్డి, తాడిబోయిన బ్రహ్మేశ్వరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● తెనాలి, మారీసుపేట: బాలాజీరావు పేట 34వ వార్డులో టీడీపీ పార్టీ వార్డు ప్రెసిడెంట్ ఎన్టీఆర్ జగన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చల్లా పుల్లారావు, ఏలూరు కృష్ణప్రసాద్, చల్లా మధుకర్, ఎర్రగుంట మహేష్‌బాబు, కొత్త శేషగిరిరావు, శోధనగుంట కృష్ణచైతన్య, పాతూరు వెంకటేశ్వరావు, బాబురావు, కాటయ్య పాల్గొన్నారు.

● తెనాలి, మారీసుపేట: వహబ్‌చౌక్‌లో ఎన్టీఆర్ జయంతి వేడుకలను టీడీపీ నాయకులు పసుపులేటి త్రిమూర్తి, దేసు యుగంధర్‌లు ఘనంగా నిర్వహించారు. 300 మంది పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సయ్యద్ షావుల్, వెంకి, రఘు, రాజేష్, మురళికృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఛైర్‌పర్సన్ రాధిక, కమిషనర్ శేషన్న, కౌన్సిల్ సభ్యులు, తదితరులు

● తెనాలి రూరల్: ఎన్టీఆర్ జయంతిని గణేష్‌యూత్ వీరవల్లి మురళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంగలకుదురు గణేష్‌యూత్ ఎన్టీఆర్ కాంస్యవిగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మి, ఉపసర్పంచ్ కనగాల నాగభూషణం, ముప్పవరపు సాంబశివరావు, కనగాల పిచ్చయ్య, అలపర్తి ధర్మరావు, బొద్దులూరి వేణు, నలుకుర్తి అశోక్, ఎల్ఎమ్ఎల్



మున్సిపల్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్లు, పార్టీ నాయకులు

ఖాదర్, సలాం, నర్రా హనుమంతరావు, గొల్లపూడి సాయిగిరి, నిజాంఉద్దీన్, పాలువురు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. పట్టణంలోని మునిసిపల్ కార్యలయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ కౌన్సిలర్లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పసుపులేటి త్రిమూర్తి, బోయపాటి అరుణ, దివి అనిత, దేసు యుగంధర్, తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, అన్నం పిన్నారావు, నాయకులు హరిప్రసాద్ ఎన్టీఆర్ జగన్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, మంగమూరి హరి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● పొన్నూరు టౌన్: సంక్షేమ పథకాలను ఆద్యుడు ఎన్టీఆర్ అని పొన్నూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం తెలు



పేదలకు ఆహారం పంపిణీ చేస్తున్న కౌన్సిలర్లు త్రిమూర్తి, యుగంధర్ తదితరులు

గుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, మండల టీడీపీ అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు, పార్లమెంట్ రైతువిభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు పాల్గొన్నారు.

● చేబ్రోలు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

● కొల్లిపర: మండల కేంద్రం కొల్లిపర తహసీల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, ఎఎస్‌వో మనోహర్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ భార్గవ్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, ఆర్ఐ వంశీకృష్ణ, ఏపీవో వెంకయ్య పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్ సంజన సింహ

● మండలంలోని సిరిపురం, దావులూరిపాలెం, అన్నవరంలంక, అన్నవరంగౌడపాలెం, చివలూరు గ్రామాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రం కొల్లిపర టీడీపీ కార్యాలయంలో జరిగిన ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు భీమవరపు లంకకోటిరెడ్డి, ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, గుడిబండి గోవర్ధనరెడ్డి, ఆరిమండ శివనాగమల్లేశ్వర రెడ్డి, బొంతు చంద్రిక, షేక్ రఫీ, ఆరిమండ వెంకటరెడ్డి, అవుతు సంజీవరెడ్డి, షేక్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

● పెదకాకాని: పెదకాకాని లూథర్ గిరి కాలనీలో మండల సీనియర్ నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలటీడీపీ సీనియర్ నాయకులు ఆత్మకూరు వెంకటేశ్వర్లు, పొన్నూరు నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కొత్రపాటి సురేష్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు బెజ్జం గోపాలకృష్ణ, కోలాటపు మాణిక్యరావు, లింగంగుంట అశోక్, బంగారు రాధ, అమర్లపూడి మరియరాణి పాల్గొన్నారు.

● పెదకాకాని: ఎన్టీ రామారావు తిరుగులేని మహానాయకుడని, సినీ రాజకీయ రంగాల్లో ఎనలేని ఖ్యాతి సంపాదించారని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంచార్జ్ వైస్ చాన్సలర్ ఆచార్య గంగాధరరావు అన్నారు. బుధవారం ఎన్టీ రామారావు 102 జయంతి వేడుకలను వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

● పెదకాకాని: ఏఎన్‌యూ ప్రధాన ద్వారం యూనివర్సిటీ ఉద్యోగులు ఎన్టీ రామారావు చిత్రపటానికి నివాళ అర్పించారు. కార్యక్రమంలో సీఈ ఆలపాటి శివప్రసాద్, ఏసీ ఈ వెంకటేశ్వర్లు, టీఎన్‌టీయూసీ నాయకులు ఎడ్ల రాధాకృష్ణ, లావు రాంబాబు, వికాస మాజీ కార్యదర్శి నేలపాటి నాగేశ్వరరావు, కోడూరు కనకరాజు, డిప్యూటీ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు నూతక్కి వెంకటేశ్వర్లు జేమ్స్ పాల్గొన్నారు.

● పెదకాకాని మెయిన్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు తాళ్ల శ్రీనివాసరావు, కనకరాజు తదితరులు మిఠాయిలు పంచిపెట్టారు. తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురం, నంబూరు, వెనిగండ్ల, కొప్పురావూరు, అగతవరపాడు, పెదకాకాని గ్రామాల్లో ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు.



గణేష్‌యూత్ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్, మురళి, పార్టీ శ్రేణులు

వైసీపీ పాలనలో అంతా విధ్వంసమే

● కడప మహానాడు వేదికపై ధూళిపాళ్ల నరేంద్రకుమార్



మహానాడు వేదికపై ప్రసంగిస్తున్న ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో గంజాయి, నాసిరకం మద్యం, ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, అక్రమ కేసులతో రాష్ట్రంలో విధ్వంస పాలన చేశారని పొన్నూరు ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ విమర్శించారు. కడపలో నిర్వహిస్తున్న మహానాడులో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రిగా జగన్ ప్యాలెస్ పాలనకు తెరలేపి విధ్వంసానికి నాంది పలికాడన్నారు. వైసీపీ విధ్వంసం నుంచి పునఃనిర్మాణం వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. వైసీపీ పాలనలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగకపోగా అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ప్రజా వేదికను సైతం కూల్చివేసి మా పాలన విధ్వంసమేనని సందేశమిచ్చారన్నారు. మంత్రి జోగి రమేష్ తన అనుచరులతో వచ్చి చంద్రబాబు ఇంటిపై, పార్టీ కార్యాలయంపై దాడికి ప్రయత్నించిన ఘటనలు మర్చిపోలేమన్నారు. భూములిచ్చిన రైతులు నిరసనలు తెలిపే పరిస్థితి అప్పటి వైసీపీ పాలనలోనే చూశామన్నారు. మహిళలపై దాడులు, పెరిగిన రౌడీయిజం వంటి పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అయిన రాష్ట్రంలో ప్రజలందరూ ఆలోచించి కూటమిని ఘన విజయంతో గెలిపించుకున్నారన్నారు. గుంటూరు జిల్లా మహానాడు తీర్మానం ప్రకారం తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్‌కు బాధ్యతలు ఇవ్వాలని నరేంద్రకుమార్ మహానాడు వేదికగా తీర్మానం ప్రవేశపెట్టారు. సభలో పెద్దసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆస్తిపన్ను ముదింపు సర్వేను పర్యవేక్షిస్తున్న ఆర్‌వో రాంప్రసాద్ తదితరులు

1వ వార్డులో ఆస్తిపన్ను మదింపు పైలెట్ ప్రాజెక్టు

● మున్సిపల్ రెవెన్యూ అధికారి రాంప్రసాద్

తెనాలి, మారీసుపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల ప్రకారం ఆస్తిపన్ను మదింపు పైలెట్ ప్రాజెక్టుగా ఒకటో సచివాలయాన్ని ఎన్నుకున్నామని మున్సిపల్ రెవెన్యూ అధికారి రాంప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఐతానగర్ ఒకటో వార్డు సచివాలయాన్ని ఆర్‌వో రాంప్రసాద్ సందర్శించి ఆస్తిపన్ను మదింపుపై సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వార్డులో 1050 అసెస్‌మెంట్లు ఉన్నాయన్నారు. ఈ నెల 26 నుంచి వార్డుల్లో మదింపు పనులు చేపట్టారన్నారు. వార్డు సచివాలయ అడ్మిన్, ప్లానింగ్ సెక్రటరీ, ఇంజనీర్ ఒక బృందంగా ఉన్నారన్నారు. ఇలాంటివి మూడు బృందాలు ఉన్నాయన్నారు. పన్ను విధింపునకు అర్హత కలిగిన ప్రతిదీ పరిధిలోకి వస్తుందని, దీనితో పురపాలక సంఘానికి ఆదాయం పెరుగుతుందన్నారు. ఈ సర్వే సుమారు 20రోజులు పడుతుందని తెలిపారు. ఈ అధ్యయనం పూర్తయిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అయలు చేయాలని ఉన్నతాధికారులు భావించినట్లు ఆర్వో రాంప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాలను జాగ్రత్తగా పంపిణీ చేయాలి

● డిప్యూటీ తహసీల్దార్ రాజేష్

కొల్లిపర, మే 28 (ఆంధ్రజ్యోతి): చౌక డిపో డీలర్లు నిత్యావసరాలను తగిన జాగ్రత్తగా పంపిణీ చేయాలని డిప్యూటీ తహసీల్దార్ రాజేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ కాటాలను అధికారులు తనిఖీ చేసి నిత్యావసరాల సరుకుల పంపిణీపై డీలర్లకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసే నిత్యావసర సరుకుల పంపిణీ విషయంలో ఎటువంటి అవకతవకలు జరిగిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తూనికలు విషయంలో తగిన జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం డీలర్లకు ఎలక్ట్రానిక్ కాటాలను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్‌వో మనోహర్‌రెడ్డి, ఆర్ఐ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో మేరుగ దళితుల పక్షాన ఎందుకు స్పందించలేదు..?

● మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు కూచిపూడి

తెనాలి రూరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులపై జరిగిన దాడులు, హత్యా ఘటనలపై మాజీ మంత్రి మేరుగ నాగార్జున ఎందుకు స్పందించలేదని మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కూచిపూడి మోహన్ మాదిగ ప్రశ్నించారు. బుధవారం మండలంలోని కొలకలూరులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళితుల పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్నారంటూ నిరసన తెలిపి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతిని ఉద్ధరించేలా మాట్లాడుతున్న మాజీమంత్రి మేరుగ నాగార్జునను సూటిగా ప్రశ్నిస్తున్నాం.. వైసీపీ హయాంలో మంత్రిగా ఉన్నసమయంలో అమృతలూరు మండలం నూతక్కి రవికిరణ్ హత్య జరిగినప్పుడు ఎందుకు దళితులవైపు మాట్లాడలేదని ప్రశ్నించారు. మాదిగ సామాజిక వర్గానికి వెన్నుదన్నుగా ఉండేది వైసీపీ ప్రభుత్వమేనని తమ హయాంలో ఎన్నడూ కూడా దళితులపై ఒక్కదాడి కూడా జరగలేదని తెనాలిలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే శివకుమార్‌తో కలిసి మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితులకు వైసీపీ హయాంలోనే రక్షణ కరువైందన్నారు. అందుకు 2022లో ఓ రౌడీషీటర్ అమృతలూరు మండలం మూల్పూరుకు చెందిన నూతక్కి రవికిరణ్‌ని ఐతానగర్‌లో అతిదారుణంగా హత్యచేస్తే అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న అన్నాబత్తుని శివకుమార్, మేరుగ నాగార్జునలకు కనబడలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్యకు పాల్పడిన రౌడీషీటర్‌ను మాజీ ఎమ్మెల్యే శివకుమార్ తన అనుచరుడిగా పెట్టుకుని తెనాలిలో అరాచకాలు చేయలేదా అంటూ మండిపడ్డారు. ఆనాడు గుర్తుకు రాని దళితులు ఈ రోజు ఎలా గుర్తువస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. కానిస్టేబుల్ భార్య కూడా దళితురాలేనని ఆమె భర్తను చంపబోతే కనీసం పరామర్శించడానికి నోరురాని మేరుగ నాగార్జున, అన్నాబత్తుని శివకుమార్‌కు నిందితులపై చర్యలకు పూనుకుంటే బాధకలిగిందా అన్నారు. రాజకీయ లబ్ధికోసం దళితులను అడ్డంపెట్టుకోవద్దని ఇది మంచి సాంప్రదాయం కాదంటూ హితవు పలికారు. సన్నీమాదిగ, అనీల్ మాదిగ, నాని మాదిగ, బాలరాజు మాదిగ, మోషేమాదిగ, ఇమ్మానుయేలు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



కవితా పుస్తకాలు ఆవిష్కరిస్తున్న తిరుపతిరావు, సీతారాం, కేశవ్ తదితరులు

మెరుగైన సమాజం కోసమే రచయితల తపన

● ద్రవిడ యూనివర్శిటీ విశ్రాంత రిజిస్ట్రార్ తిరుపతిరావు

తెనాలి అర్బన్, మే 28 (ఆంధ్రజ్యోతి): మెరుగైన సమాజం కోసమే రచయితలు తపనపడతారని ద్రవిడ యూనివర్శిటీ విశ్రాంత రిజిస్ట్రార్ తిరుపతిరావు పేర్కొన్నారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని గౌతమ్ గ్రాండ్‌లో ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ పెరికల కేశవ్ కుమార్ రచించిన కవితా పుస్తకాలను బుధవారం ఆవిష్కరించారు. సాహిత్యవేదిక భిన్న స్వరాలు అధ్యక్షుడు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆదిమ పౌరుడు, ఎగిరే పళ్లెం నడిచే మంచం ఓ కూనిరాగం కవిత పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఎన్నో అసమానతలకు సంబంధించి రచయిత తన కవితల్లో స్పష్టం చేశారని, సమాజం మారాలంటూ కోరారని చెప్పారు. అంబేద్కర్ తత్వాన్ని పరిశోధన చేసి రచనలు అందించారని, సామాజిక స్పృహ కోసం వ్యంగ్యాన్ని జోడించి విమర్శనాత్మకంగా రచనలు ఉన్నాయన్నారు. యూనివర్శిటీలో గత 30ఏళ్లుగా జరిగిన సంఘటనలన్నింటిని మేళవించి కవిత సంపుటి రూపొందించడం అభినందనీయమన్నారు. మరొక ఉపన్యాసకులు సీతారాం మాట్లాడుతూ, దళితవాద సాహిత్యానికి ప్రేరణ, ప్రోత్సాహం అందించాలని చెప్పారు. సమాజంలో కుల అధిపత్యాన్ని వదిలి పెట్టడానికి సుముఖంగా లేని పరిస్థితులకు రచనలు అద్దం పట్టాయన్నారు. దేహానికి, దేశానికి గాయం అయితే అక్షరీకరించి వైద్యం చేయడమే కవిత్వం ఉద్దేశమన్నారు. దళిత కవయిత్రి స్వరూపరాణి, కల్యాణి, ఆకాష్, రవికుమార్, విద్యాసాగర్ తదితరులు పుస్తకాలను విశ్లేషించారు. కవిత పుస్తకాలను రచయిత సోదరుడు విజయ్‌కుమార్‌కు అంకితం చేశారు.

థియేటర్ల యాజమాన్యాలు నిబంధనలు పాటించాలి

● తహసీల్దార్ మహమ్మద్ జియావుల్‌హక్

పొన్నూరు టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): సినిమా థియేటర్ల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తహసీల్దార్ మహ్మద్ జియావుల్‌హక్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు సినిమా థియేటర్లను తహహసీల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రేక్షకులకోసం అందుబాటులో ఉంచిన సౌకర్యాలను, థియేటర్‌లో శానిటేషన్, క్యాంటీన్ ధరల పట్టికలను ఆయన పరిశీలించారు. సినిమా వీక్షించేందుకు వచ్చిన ప్రేక్షకుల నుంచి టిక్కెట్ ధరలు, క్యాంటీన్‌లో కూల్‌డ్రింక్స్, ఇతర తినుబండారాల ధరలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం థియేటర్ల నిర్వాహకులతో మాట్లాడారు. టిక్కెట్ ధరలను ప్రభుత్వ ఆదేశాల మేరకే అమ్మకాలు జరపాలన్నారు. కూల్ డ్రింక్స్ ఇతర తినుబండారాలను తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలతో ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలన్నారు. థియేటర్‌లో ఎప్పటికప్పుడు శానిటేషన్ మెరుగుపరుచుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని మహ్మద్ జియావుల్‌హక్ హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



థియేటర్లలో సిబ్బందికి సూచనలు చేస్తున్న తహసీల్దార్ జియావుల్‌హక్

తెనాలిలో...

తెనాలిరూరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): తెనాలిలో సినిమా థియేటర్లపై ఆర్ఐ మహమ్మద్ రఫీ, సీఎస్‌డీటీ జాన్ ఇతర సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. థియేటర్లలో సినిమాను వీక్షించే ప్రేక్షకులకు అందించాల్సిన సౌకర్యాలను పరిశీలించారు. టిక్కెట్ ధరలు, షో వేసే టైం, క్యాంటీన్‌లో పరిశుభ్రతలు నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలతో కూడిన తినుబండారాల అమ్మకాలు వంటివి క్షుణంగా పరిశీలించారు. థియేటర్ యాజమాన్యాలకు పలుసూచనలు చేశారు. టికెట్ ధరలు ప్రభుత్వనిబంధనలను అనుసరించి అమ్మకాలు జరపాలన్నారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



థియేటర్లలో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఆర్ఐ రఫీ